TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబంధించిన సమాచారం, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 73 మంగళవారం, ఏప్రిల్ 07, 2026, పేజీలు - 08 వెల : 4/-

## ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే

# శంకుస్థాపన చేస్తాం

- ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేస్తామని వెల్లడి
- జూన్ 2లోపు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు శిలాఫలకం
- దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు
- సీఎం రేవంత్ కీలక ప్రకటన



ఆదిలాబాద్ :ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు యూనివర్సిటీని మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. ఆదిలాబాద్? జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బాసర ఆలయం అభివృద్ధికి రూ.220 కోట్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప సరస్వతి ఆలయంగా బాసరను అభివృద్ధి చేస్తామన్నారు. గూడెం సత్యనారాయణ ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు.తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు వేగంగా జరుగుతున్నాయి. తాజాగా ఆదిలాబాద్ కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు అంశంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. జూన్ 2లోపు ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శిలాఫలకం వేస్తామని చెప్పారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అనంతరం పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రసంగించారు.'ఇక్కడి నాయ కులు కొత్త ఎయిర్‌పోర్టు కావాలని అడిగారు. ఇప్పటికే ఎయిర్‌పోర్టు అంశంపై ప్రధాని మోదీ, మంత్రులు రామ్మోహన్ నాయుడు, రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడాం. త్వరలోనే వీలైతే జూన్ 2 తేదీ లోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి శిలాఫలకం వేసే బాధ్యత నేను తీసుకుంటా. ఎయిర్‌పోర్టుతో పాటు ఆదిలాబాద్ ప్రాంతాన్ని గొప్ప పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను ఆదిలాబాద్‌కు మంజూరు చేసి ఇక్కడి ఆదివాసీలకు ఉపాధి మార్గాలు చూపిస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. దానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆదిలాబాద్‌కు కొత్త యూనివర్సిటీ ఇస్తాం. త్వరలోనే దాని ప్రారంభోత్సవం ఉంటుంది.' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.బాసర ఆలయానికి మహర్దశఇక అంతకు ముందు నిర్మల్ జిల్లా బాసరలో ముఖ్యమంత్రి రేవంత్ పర్యటించారు. కుటుంబంతో కలిసి శ్రీజ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ మనవడు రియాన్ష్‌కు ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం బాసర ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. సరస్వతి దేవాలయ విస్తరణ పనులకు ఇప్పటికే అధికారులు రూ.225 కోట్లతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు.అమ్మవారి గర్భాలయం, అర్ధ మండపం, మాడ వీధులు, కోనేరు, రాజ గోపురం, ఇతర గోపురాలు, ఉత్తర ద్వారాల అభివృద్ధి నిర్మాణాలకు సంబంధించి అనుమతులను శృంగేరి పీఠం నుంచి తీసుకున్నారు. ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరించనున్నారు. ఆలయం ఉత్తరం వైపు 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల చొప్పున గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారాలను అత్యద్భుతంగా అభివృద్ధి చేయనున్నారు.ఇక ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ పిప్పిరి ఎత్తిపోతల పథకం, తేజపూర్ ఎత్తిపోతల పథకం, బుగ్గారం ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలం లాండసాంగి చెక్‌డ్యాం, నాగోబా ఆలయ సుందరీకరణ అభివృద్ధి పనులకు రూ.20.40 కోట్లు, బోథ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనం, పొచ్చరలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు.

'సీఎం దేవుడేమీ కాదు! మోదీ, పినరయి విజయన్

# అహంకారులు



**లాస్‌పేట్:** అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శిం చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 6 నెలల్లో గా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని భరోసా ఇచ్చారు. లాస్‌పేట్‌లో సోమవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పుదుచ్చేరిలోని నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కొత్తగా 30,000 ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్ల వరకూ సడలిస్తామని వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. పుదుచ్చేరిలో పారిశ్రామిక, వస్త్ర పరిశ్రమలు తగ్గిపోయాయని, 100 వరకూ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. పాండిచ్చేరిలో నకిలీ డ్రగ్స్ తయారీ రాకెట్ నడుస్తోందని, నకిలీ మందులు తయారవుతున్నాయనీ, అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని తప్పుపట్టారు.అన్ని కాంటాక్టుల్లోనూ ప్రభుత్వం 30 శాతం కమిషన్ తీసుకుంటున్న వ్యవహారం అందరికీ తెలిసిందేనని, ప్రభుత్వం కలెక్షన్ ఏజెంట్‌గా మారిందని రాహుల్ విమర్శించారు. ప్రతి టోల్‌గేట్ వద్ద బలవంతంగా ప్రజల నుంచి సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని, ప్రజల నుంచే కాకుండా దేవుళ్లు, దేవాలయ భూములను కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. కాగా, 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# అమ్మవారి ఆశీస్సులతో

## బాసర అభివృద్ధికి బాటలు వేసిన సీఎం రేవంత్.



**నిర్మల్ జిల్లా:** నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర జ్ఞాన సరస్వతి ఆలయం త్వరలోనే సరికొత్త రూపును సంతరించుకోనుంది. తాజా గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ పర్యటనలో ఆయన కేవలం మొక్కులు చెల్లించుకోవడమే కాకుండా, బాసర క్షేత్రాన్ని యాదాద్రి తరహాలో గొప్పగా తీర్చిదిద్దేందుకు కీలక అడుగు వేశారు.

**- కుటుంబ సమేతంగా మనవడికి అక్షరాభ్యాసం**

ఆదివారం బాసరకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం, తన మనవడికి ఆలయ మండపంలో అక్షరాభ్యాసం చేయించారు. చదువుల తల్లి సన్నిధిలో తమ కుటుంబ సభ్యుడి విద్యాభ్యాసం ప్రారంభం కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

**- రూ. 225 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం**


భక్తుల సౌకర్యార్థం, ఆలయ ప్రాశస్త్యాన్ని పెంచేందుకు రూ. 225 కోట్ల భారీ బడ్జెట్‌తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ నిధులతో ఆలయ విస్తరణ, భక్తుల కోసం క్యూలైన్లు, వసతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచనున్నారు. రాబోయే రోజుల్లో బాసర క్షేత్రం ఆధ్యాత్మికంగా మరింత శోభాయమానంగా మారనుంది.

**- ఆకట్టుకుంటున్న మాస్టర్ ప్లాన్ నమూనా**

ఆలయ పునరభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే ఒక మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఆలయ కొత్త నమూనా లోని ఒక భాగాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నమూనాలో ఆలయ నిర్మాణం ఎంతో భక్తిభావం ఉట్టిపడేలా, విశాలంగా కనిపిస్తోంది. పాత తనం ఉట్టిపడుతూనే, ఆధునిక సౌకర్యాలతో ఈ క్షేత్రాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# భూగర్భ జలాలు పెంచాం

## ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది




**అనంతపురం:** బ్యాంకుల్లో డబ్బు దాచినట్లే భూగర్భాన్ని జల బ్యాంకుగా మారుద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలా చేస్తే ఏపీలో కరవే ఉండదన్నారు. చెరువులు, సాగునీటి కాలువల్ని ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా వదులుకోవాలని స్పష్టం చేశారు. లేదంటే అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు."నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత" అంటూ అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత భూగర్భ జలాల పెంపు విధానాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఉత్తమ విధానాల గురించి కలెక్టర్, ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పిన సీఎం దాన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలదని స్పష్టం చేశారు. రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నట్లు ప్రకటించారు.భూగర్భ జలాలు పెంచాం – ప్రతీ ఎకరాకు అనంతపురంలో జిల్లాలో భూగర్భ జలాలను 11.25 మీటర్లకు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటిఎద్దటి లేకుండా చేసేందుకు అండగా ఉంటామన్నారు. రాయలసీమలో సాగునీటి కోసం కొట్లాటలు ఉండేవని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. భూగర్భ జలాలు పెరిగితే కరెంట్ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు.వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి : "శ్రీశైలం, మల్యాలలో పంపులు పెట్టి నీరు తెస్తున్నాం. యాడికి మండలాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. ఈ ఏడాది 70 టీఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చాం. నీరు సమృద్ధిగా ఉంటేనే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. దేశంలోనే ఎక్కువ పళ్లు, కూరగాయలు పండే జిల్లాగా అనంతపురాన్ని మారుస్తాం. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. గంగా నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలి. ఈ 21 నెలల్లో పోలవరం డయాఫ్రం వాల్ కొత్తది కట్టాం" అని చంద్రబాబు తెలిపారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ.. తీర్పు వాయిదా వేసిన కోర్టు



**హైదరాబాద్, ఏప్రిల్ 04:** మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో నిందితుల కస్టడీ, బెయిల్ పిటిషన్లపై సోమవారం ఉప్పరపల్లి కోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో తీర్పును మంగళవారానికి కోర్టు వాయిదా వేసింది. సోమవారం ఉప్పరపల్లి కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసులో ముగ్గురు నిందితులు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టు దృష్టికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీసుకెళ్లారు.ఈ డ్రగ్స్ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఈ నిందితులను మరో 5 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టు ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. మరోవైపు పోలీసుల కస్టడీకి పూర్తిగా సహకరించారని..

# భారతీయ యువత

## ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి




**హైదరాబాద్ :** భారతీయ యువత కేవలం ఉద్యోగాల కోసం వెతికేవారు గా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించేవారు గా ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు.భారత్ ఆర్థిక గమనం, కృత్రిమ మేధ (ఏఐ), వ్యవస్థాపకత, మారుతున్న ఉద్యోగ రంగాలపై తన లోతైన విశ్లేషణలను విద్యార్థులతో పంచుకున్నారు. న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ప్రత్యేక చర్చ గోష్టిలో కేటీఆర్ పాల్గొన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగాలు, భారతదేశ ప్రగతి, నిరుద్యోగం, యువత, గెలుపు ఓటముల వంటి అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.గడిచిన దశాబ్ద కాలంలో భారత్ భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు. 3జీ, 4జీ, 5జీ వంటి టెలికాం సాంకేతికతలను భారత్ ప్రపంచ దేశాల కంటే ముందుగానే అందిపుచ్చుకుందని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు భారత్ ఒక కీలక దశలో ఉందని, ఇతర దేశాల అభివృద్ధి నమూనాలను యథాతథంగా కాపీ కొట్టే (జుగాడ్/కాపీ-పేస్ట్) పరిస్థితి లేదని అన్నారు. సొంతంగా, వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.ఏఐ ముప్పు పొంచి ఉంది..ఏఐ ముప్పు పొంచి ఉందని, అప్రమత్తత అవసరమని కేటీఆర్ సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పెను మార్పులు తీసుకురాబోతోందని కేటీఆర్ హెచ్చరించారు. ఏఐ వల్ల రాబోయే రోజుల్లో మిలియన్ల కొద్దీ ఉద్యోగాలు ప్రభావితమవుతాయి. ఈ ముప్పు వాస్తవం. చాలా దగ్గరలో ఉంది. ఈ మార్పును తట్టుకోవడానికి ప్రభుత్వాలు కానీ, సమాజం కానీ ఇంకా సిద్ధంగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విప్లవాన్ని తట్టుకోవాలంటే యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని , మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాలని సూచించారు. తాజాగా ఒరాకిల్ సంస్థ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించిన అంశాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.హైదరాబాద్ తరహా ఇన్నోవేషన్ హబ్‌లు కావాలి.

## దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు

# పుష్కలంగా ఆహార నిల్వలు




**న్యూ ఢిల్లీ :**పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసా ధారణ హెచ్చుతగ్గులేమీ లేవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ధరలను నిరంతరం పర్యవేక్షి స్తున్నామని తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలకు, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థి తులకు సరిపడా గోధుమలు, బియ్యం నిల్వలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి అనుపమ్ మిశ్రా వ్యాఖ్యానించారు. "దేశంలో ఆహార భద్రత పరిస్థితిని వినియోగదారుల వ్యవహారాల శాఖ నిశితంగా గమనిస్తోంది. ఆహార పదార్థాల ధరలను పర్యవేక్షిస్తున్నాం. అలాగే ఆహార పదార్థాల నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న 528 కేంద్రాల నుంచి వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రతిరోజూ 40 రకాల వస్తువుల ధరలను పొందుతుంది. హోల్‌సేల్, రిటైల్ ధరలు మొబైల్ యాప్‌లో అప్డేట్ చేస్తున్నాం. ఇప్పటివరకు మేము గమనించిన వరకు నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులు లేవు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పప్పుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా ఉంది. ప్రభుత్వం వద్ద 28 లక్షల టన్నుల పప్పుధాన్యాల బఫర్ స్టాక్ ఉంది. ఉల్లిపాయలు, బంగాళదుంప, టమాటాల ఉత్పత్తి దాదాపు గతేడాది స్థాయిలోనే ఉంది. " అని అనుపమ్ మిశ్రా పేర్కొన్నారు.

# చొరబాటుదారులను

## బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్



**అసోం:** కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం విమర్శల వర్షం గుప్పించారు. అసోంలో చొరబాటుదారులకు కాంగ్రెస్ మద్దతు ఇస్తోందని, అక్రమ భూఆక్రమణలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకుంటోందని ఆరోపించారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణించే చట్టాలను తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, దీని ద్వారా స్వదేశీ ప్రజలు ప్రమాదంలో పడుతుందని మోదీ పేర్కొన్నారు."బీజేపీ అసోంలోని అక్రమ భూఆక్రమణలను అరికట్టాలని చూస్తోంది. కానీ కాంగ్రెస్ బహిరంగంగానే చొరబాటుదారులకు మద్దతు ఇస్తోంది. పైగా అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్టవేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకిస్తోంది. అసోంలో కాంగ్రెస్ ఎలాంటి చట్టాన్ని తీసుకురావాలని అనుకుంటోందంటే, ఎవరైనా చొరబాటుదారుడు అనే పదాన్ని ఉపయోగిస్తే, వారు జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుంది. కాంగ్రెస్ పార్టీ చట్టంలోనే చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణిస్తుంది. దీని వల్ల మెజారిటీ స్వదేశీ ప్రజలు జైలు శిక్ష ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుంది."'శ్రీమంత శంకరదేవ, మాధవదేవ, దామోదరదేవ, హరిదేవ్ మొదలైన వైష్ణవ సాధువుల పవిత్ర మఠాలకు చెందిన వేల బిగాల భూమి బార్పేటలో ఉంది. ఆ భూమిని చొరబాటుదారులు ఆక్రమించుకునేందుకు కాంగ్రెస్ అనుమతించింది. దీనితో చాలా భూభాగం అక్రమ ఆక్రమణలకు గురైంది' అని మోదీ ఆరోపించారు.

# ప్రజల మధ్యే నిజమైన నాయకత్వం పత్తికొండలో బీజేపీకి బలం చేకూరుస్తున్న తుగ్గలి నవీన్ రెడ్డి







**తుగ్గలి ఏప్రిల్ 6 (నమస్తే భారత్):-** ప్రజలతో మమేకమై, గ్రామస్థాయి సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగుతున్న నాయకుడిగా తుగ్గలి నవీన్ రెడ్డి పత్తికొండ నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. పార్టీని బలోపేతం చేయడమే కాకుండా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా ఆయన ఎదుగుతున్నారని బీజేపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. తాజాగా తుగ్గలి మండల కేంద్రంలో నిర్వహించిన "మన ఊరు -- మన జెండా" కార్యక్రమం ఆయన ప్రజా మద్దతుకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని తుగ్గలి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా నిర్వహించగా, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్టేట్ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నవీన్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జెండా ఆవిష్కరణ ఘనంగా జరగగా, ప్రజల్లో పార్టీపై పెరుగుతున్న విశ్వాసం స్పష్టమైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పత్తికొండ నియోజకవర్గంలో బీజేపీకి ప్రజా స్థాయిలో బలమైన పునాది వేస్తున్న నాయకుడిగా తుగ్గలి నవీన్ రెడ్డి నిలుస్తున్నారని తెలిపారు. గ్రామాల నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఆయన ఏర్పరుస్తున్న నెట్‌వర్క్ పార్టీకి కొత్త బలం తీసుకొస్తోందన్నారు. చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, అదే స్ఫూర్తితో స్థానిక స్థాయిలో కూడా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా నవీన్ రెడ్డి గుర్తింపు పొందుతున్నారని, భవిష్యత్తులో ఆయన నాయకత్వంలో పత్తికొండలో బీజేపీ మరింత బలపడుతుందని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ రంగన్న, తుగ్గలి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, పత్తికొండ మండల అధ్యక్షుడు నరేష్, మద్దికేర మండల అధ్యక్షుడు శంకర్ బాబు, రాంపల్లి రంగయ్య, రాంపల్లి సురేంద్ర, లక్ష్మణ్ నాయుడు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం -- హక్కులు, వాస్తవాలు, బాధ్యతలు

ఆరోగ్య వ్యవస్థలో అసమానతలు... ప్రజలపై భారం... మార్పు దిశ
మధుబాబు చికిలే
నేషనల్ డైరెక్టర్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్
ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం...
మన ఆరోగ్య వ్యవస్థను ప్రశ్నించే రోజు.
"ఆరోగ్యం" అనేది కేవలం వ్యక్తిగత విషయం కాదు...
అది ప్రతి పౌరుడి మౌలిక హక్కు.
అయితే...
మన దేశంలో ఆరోగ్యం ఒక హక్కుగా ఉందా? లేక డబ్బున్నవారికి మాత్రమే అందుబాటులో ఉన్న సేవగా మారిందా?
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం -- దిశ ఙ సందేశం
1948లో ప్రారంభమైన ఈ ఉద్యమం...
ప్రపంచానికి ఒక స్పష్టమైన లక్ష్యం చూపించింది -- "అందరికి ఆరోగ్యము "
2026 థీమ్: "ఏకికృత ఆరోగ్య విధానము "
మనిషి -- జంతువు -- ప్రకృతి...
ఈ మూడు కలిసే నిజమైన ఆరోగ్యం సాధ్యమని ఇది చెబుతోంది.
ఆరోగ్య బడ్జెట్ -- తక్కువ కేటాయింపు, ఎక్కువ భారం
భారతదేశంలో ఆరోగ్య రంగానికి కేటాయింపు:
జీడీపీ లో సుమారు 2% లోపే
ప్రజల ఖర్చులో పెద్ద భాగం వారి జేబు నుంచే
దీని ఫలితం:
ఆరోగ్యం... ఒక ఆర్థిక భారంగా మారింది.
వైద్య ఖర్చులు -- పేదరికానికి దారితీస్తున్నాయా?
మన దేశంలో నిజంగా ఆందోళన కలిగించే పరిస్థితి ఇదే:
మొత్తం ఆరోగ్య ఖర్చుల్లో 50% -- 60% ప్రజలు తమ జేబు నుంచే ఖర్చు చేస్తున్నారు
ప్రతి సంవత్సరం 5% -- 7% కుటుంబాలు వైద్య ఖర్చుల వల్ల పేదరికంలోకి జారిపోతున్నాయి
సుమారు 6 కోట్ల మంది ప్రతి సంవత్సరం ఆర్థికంగా కష్టాల్లో పడుతున్నారు
ఒక అనారోగ్యం...
ఒక ఆపరేషన్...
ఒక ఎమర్జెన్సీ...
ఏళ్ల తరబడి సంపాదించిన సంపదను క్షణాల్లో ఖాళీ చేస్తోంది.
వాస్తవం -- కుటుంబాలపై పడుతున్న ప్రభావం
చాలా కుటుంబాలు:
అప్పులు తీసుకోవాల్సి వస్తోంది
ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తోంది
చివరకు పేదరికంలోకి జారిపోతున్నారు
"ఆరోగ్యం కాపాడుకోవడం కోసం... జీవితం కూలిపోవడం"
ఇది ఒక దేశానికి ప్రమాద సూచకం.
ప్రభుత్వ ఆసుపత్రులు -- ఆశ ఉన్నా, సమస్యలు ఎక్కువ
?? ఉచిత సేవలు
?? పేదలకు అందుబాటు
కానీ...
సిబ్బంది కొరత
మౌలిక వసతుల లోపం
అధిక రద్దీ
వ్యవస్థ ఉంది... కానీ బలహీనంగా ఉంది.
ప్రైవేట్ ఆసుపత్రులు -- సేవా ధర్మం ఎక్కడ?
ప్రైవేట్ ఆసుపత్రులు అధునాతనంగా ఉన్నా...
ప్రశ్నలు నిలుస్తున్నాయి:
అధిక ఫీజులు ఎందుకు?
అనవసర పరీక్షలు ఎందుకు?
పారదర్శకత ఎందుకు లేదు?
ప్రభుత్వ భూమిపై ఆసుపత్రులు -- బాధ్యత స్పష్టమే
ప్రభుత్వ సబ్సిడీలు, భూమి పొందిన ఆసుపత్రులు:
10% -- 20% బెడ్స్ పేదలకు ఉచితం
ఉచిత చికిత్స అందించాలి
ఔట్ పేషెంట్ విభాగము సేవలు తక్కువ ధరలో ఇవ్వాలి. ఇది దానం కాదు...
చట్టబద్ధమైన బాధ్యత.
?? అత్యవసర సేవలు -- జీవితం ముందు
ఎమర్జెన్సీ కేసులను తిరస్కరించరాదు
ముందుగా చికిత్స ఇవ్వాలి
ఇది ఆర్టికల్ 21 -- జీవించే హక్కులో భాగం
యూనివర్సల్ హెల్త్ కవరేజ్ -- అవసరమా? తప్పనిసరా?
ప్రతి ఒక్కరికీ
ఆర్థిక భారంలేకుండా
నాణ్యమైన వైద్యం అందాలి
ఇదే యూనివర్సల్ హెల్త్ కవరేజ్ .
ఇది సాధించకపోతే...
ఆరోగ్య సమానత్వం అసాధ్యం.
సుస్థిర అభివృద్ధి లక్ష్యం -3 -- "అందరికి ఆరోగ్యం "
ప్రతి ఒక్కరికీ సమాన ఆరోగ్య సేవలు
తల్లిమరణాలు, శిశు మరణాలు తగ్గించడం
యూనివర్సల్ హెల్త్ కవరేజ్ సాధించడం
అసలు సమస్య ఏమిటి?
తక్కువ బడ్జెట్
బలహీన ప్రభుత్వ వ్యవస్థ
నియంత్రణ లేని ప్రైవేట్ రంగం
ప్రజల్లో అవగాహన లోపం
? మార్పు దిశగా చర్యలు
?? ఆరోగ్య బడ్జెట్ పెంపు
?? ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం
?? ప్రైవేట్ ఆసుపత్రుల నియంత్రణ
?? ఉచిత బెడ్స్ పారదర్శకత
?? ప్రజల్లో హక్కులపై అవగాహన
నా సందేశం
"ఒక వ్యాధి... ఒక కుటుంబాన్ని పేదరికంలోకి నెట్టే పరిస్థితి ఉండకూడదు."
"ఆరోగ్యం ఒక హక్కు.. అది అమ్ముకునే వస్తువు కాదు."
"ప్రభుత్వ సదుపాయాలతో ఎదిగిన ఆసుపత్రులు... పేదలకు సేవ చేయడం వారి బాధ్యత."
"ఇది సేవ కాదు... సమాజానికి తిరిగి చెల్లించాల్సిన ఋణం."
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది:
ఆరోగ్య వ్యవస్థలో మార్పు అత్యవసరం
ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలి
ఆరోగ్యాన్ని నిజమైన హక్కుగా మార్చాలి
ప్రజలు ప్రశ్నిస్తే... మార్పు వస్తుంది.
ప్రభుత్వం స్పందిస్తే... న్యాయం జరుగుతుంది.



**-- మధుబాబు చికిలే**
**నేషనల్ డైరెక్టర్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్**

# శానిటరీ ప్యాడ్ల పంపిణీతో బాలికల ఆరోగ్యానికి భరోసా:జుమ్మీ ఫౌండేషన్

**-ముత్యాలంపాడు జెడ్‌పీ హైస్కూల్‌లో 35 మంది విద్యార్థినులకు కిట్లు అందజేత**

**-మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు**

**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 6**
బాలికల ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జుమ్మీ ఫౌండేషన్ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని చేపట్టింది. సోమవారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు ఒక్కొక్కరికి మూడు చొప్పున



శానిటరీ ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా జుమ్మీ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కమల మాట్లాడుతూ..మండలంలోని బోడు,బేతంపూడి,సులానగర్ మరియు ముత్యాలంపాడు జెడ్‌పీ హైస్కూళ్లలో చదువుతున్న బాలికలందరికీ ఈ పంపిణీ కార్యక్రమం వర్తిస్తుందని తెలిపారు. ప్యాడ్ల పంపిణీతో పాటు విద్యార్థినులకు పర్సనల్ హైజీన్(వ్యక్తిగత పరిశుభ్రత)మరియు ఋతుక్రమ పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత బాలికలు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థినుల ఆరోగ్యంపై జుమ్మీ ఫౌండేషన్ చూపుతున్న శ్రద్ధను ప్రధానోపాధ్యాయులు దారావత్ రామచంద్ర సింగ్ కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లాలు,ఇతర సిబ్బంది మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి 'మేనమామ కట్నం' అందజేసిన మొక్కంపాడు సర్పంచ్ బానోత్ సురేష్

**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 6**
మొక్కంపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని సర్పంచ్ బానోత్ సురేష్ పునరుద్ఘాటించారు. సోమవారం గ్రామంలో జరిగిన ఒక వివాహ వేడుకలో ఆయన పాల్గొని తన వినూత్న హామీని అమలు చేశారు. టేకులపల్లి మండలం మొక్కంపాడు గ్రామానికి చెందిన బానోత్ రమేష్ – రమాదేవి దంపతుల కుమార్తె వివాహం సోమవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన సర్పంచ్ బానోత్ సురేష్,నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తన ఎన్నికల హామీలో భాగంగా,గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ వివాహానికి అందజేసే రూ.5,016/– నగదును "మేనమామ కట్నం"గా వధువు తల్లిదండ్రులకు అందజేశారు. ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాను. ఆడబిడ్డల పెళ్లిళ్లకు మేనమామగా అండగా ఉంటానని చెప్పిన మాట ప్రకారం ఈ కానుకను అందజేస్తున్నాను. హామీ ఇచ్చినవే



కాకుండా,గ్రామాభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాను. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తా సర్పంచ్. ఆర్. నర్సిములు





**నమస్తే భారత్ / ఉట్కూర్ మండలం**
ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఈరోజు మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఆర్. నర్సిములు ప్రారంభించి, మాట్లాడుతూ గ్రామంలోని గ్రామస్థులు అందరూ ఈ హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజల కోసం ఇలాంటి క్యాంప్ లను మును ముందు ఇంకా ఏర్పాటు చేస్తామని చేస్తామని చెప్పారు. మనషికి ఆరోగ్యం ముఖ్యం ఆరోగ్యాంగా ఉంటేనే మనిషి ఏదైనా చేయగలరు. అని చెప్పారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**- మూడు గ్రామాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**- ఎంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు - లబ్ధిదారులకు బట్టల పంపిణీ**
**- వీర్లపల్లి శంకర్ తోనే అభివృద్ధి సాధ్యం: సర్పంచ్ చందునాయక్**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 06:**



నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండల పరిధిలోని భీమారం, ఉప్పరిగడ్డ, చించొడ్ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా సుమారు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిలిగ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక పనులను ప్రారంభించారు. భీమారం, ఉప్పరిగడ్డ, గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అదేవిధంగా చించొడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతకుముందు చించొడ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సొంతింటి లబ్ధిదారుల ఇంట సంబరాలు భీమారం, చించోడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు ఈరోజు సామూహిక గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, వారికి నూతన వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. పేదవాడి సొంతింటి కల నెరవేరుతుంటే చూడటం ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఉప్పరిగడ్డలో జనసంద్రం – సర్పంచ్ ప్రశంసలు ఉప్పరిగడ్డ గ్రామంలో సర్పంచ్ చందునాయక్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు అయ్యవారిపల్లి, మక్త, జయరాం తండా గ్రామాల నుండి ప్రజలు, మహిళలు, యువకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సర్పంచ్ చందునాయక్ మాట్లాడుతూ.. "వీర్లపల్లి శంకర్ అన్న నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు. ఆయనతోనే మన గ్రామాల అభివృద్ధి సాధ్యం" అని స్పష్టం చేశారు. ముఖ్యంగా తమ గ్రామానికి ఎమ్మెల్యే 30 లక్షల సిసి రోడ్ల నిర్మాణాల పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి మరో 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా గ్రామంలో 18 ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, మరో 20 ఇల్లు మంజూరు చేయడానికి ఎమ్మెల్యే హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, తద్వారా పేద ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే మన నియోజకవర్గానికి ఉండడం అభినందనీయమన్నారు. ఈ పర్యటనలో ఫరక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అయ్యవారిపల్లి గోపాల్ నాయక్, చించోడు సర్పంచ్ శ్రీనివాస్, చౌలపల్లి సర్పంచ్ జంగయ్య, ఉప్పరిగడ్డ డిప్యూటీ సర్పంచ్ శ్రీలత తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ గజేంద్ర నాయక్, బి తిరుపతయ్య, భోజ్య నాయక్, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# వేసవి సెలవుల్లో కార్పొరేట్ కాలేజీల క్లాసులు.. పీడీఎస్‌యూ ధర్నా




హైదరాబాద్, ఏప్రిల్ 6: వేసవి సెలవుల్లో కార్పొరేట్ కాలేజీలు తరగతులు నిర్వహించడంపై పీడీఎస్‌యూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు అడ్మిషన్లు చేపట్టడంపై నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయం ముందు విద్యార్థి సంఘం ధర్నా నిర్వహించింది. కార్పొరేట్ కాలేజీలు రిజల్ట్స్ రాకముందే అడ్మిషన్లు తీసుకుని, ఫీజు రాయితీ పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని పీడీఎస్‌యూ ఆరోపించింది. ఇలాంటి కాలేజీల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా అడ్మిషన్లు కొనసాగిస్తున్న కాలేజీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ ప్రభుత్వాన్ని కోరింది.ప్రభుత్వం జారీ చేసిన జీఓలను పక్కన పెట్టి ప్రైవేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని పీడీఎస్‌యూ ఆవేదన వ్యక్తం చేసింది. వేసవి సెలవుల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్నాయని పేర్కొంది. ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడుతూ ఉండటం విద్యా వైషమ్యాలకు నాంది అవుతోందని పీడీఎస్‌యూ తెలిపింది. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందడం లేదని పేర్కొంది. నీట్, ఐఐటీ, జేఈఈ వంటి పోటీ పరీక్షల కోసం ప్రత్యేక అకాడమిక్ ప్లాన్ చేయాలని డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీలకు మాత్రమే అవకాశాలు పెరుగుతుండటంపై ప్రభుత్వ వైఖరిని పీడీఎస్‌యూ విమర్శించింది. జూనియర్ కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.

# ఉప్పర్ పల్లి.ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.




నమస్తే భరత్,,రిపోర్టర్ లక్ష్మణ్,6=4=2026= నారాయణపేట జిల్లామక్తల్ మండలం ఉప్పర్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం ను జరుపుకోవడం జరిగింది.ఐదవ తరగతి విద్యార్థులు అధికార్లుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది.కలెక్టర్ గా నానికుమార్, జిల్లా విద్యాధి కారిగా పవన్, ఎంఈఓ గా శ్రీశాంత్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అఖిల్, ఉపాధ్యాయులుగా నందిని, గీత, తేజశ్రీ, మమత, దీపక్, వెంకటేష్, మహేష్, వరుణ్ తేజ, అరుణ్, నరేందర్, నాగార్జున్, హర్షవర్ధన్, రాజు లు వ్యవహరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రవితేజ,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవీందర్ గార్లు మాట్లాడుతూ పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణ,బాధ్యత భావం,సంభాషణ నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు.అనంతరం స్వపరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు ఆంజనేయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శివమ్మ, ఉపాధ్యాయులు పావని, జగదీష్ లు పాల్గొన్నారు.

# శ్రీ.శ్రీ. ఆంజనేయస్వామి దేవాలయం లో. పాతపేట దేవాలయం లో. గర్భగుడి. పున నిర్మాణం నవగ్రహాల పూ



నమస్తే భరత్,6=4=2026 =నారాయణపేట జిల్లా ఉట్కూర్, పాత పేట లో గర్భగుడి పునర్నిర్మాణం చేయడం జరిగింది. అదేవిధంగా . హోమం కార్యక్రమంపాల్గొన్న. ఉప సర్పంచ్. లక్ష్మీ రమేష్ గారు. 14వ వార్డు. సందాపురం సువర్ణ రవికుమార్ గారు. ముద్దం భారతి రాము గారు. కురువ మల్లమ్మ సాయిబన్న గారు.ఇట్టి కార్యక్రమంలో. పాతపేట కు. చెందిన పెద్దమనుషులు అదేవిధంగా బీర లింగేశ్వర నగర్. పెద్దమనుషులు పాల్గొనడం జరిగింది.

# ప్రియుడితో వెళ్ళిపోయిన భార్య.. రిటర్న్ తీసుకొస్తూ గొంతుకోసి చంపిన భర్త

సంగారెడ్డి జిల్లా :వివాహేతర సంబంధాలు సంసారాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. వివాహేతర సంబం ధాలతో భర్తలను భార్యలు, భార్యలను భర్తలు హతమారుస్తున్న అనేక ఘటనలు ఇప్పుడు సమాజాన్ని ఆలోచించేలా చేస్తున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలో చోటు చేసుకున్న ఘోర ఘటన కలకలం రేపుతోంది. వివాహేతర సంబంధం కారణంగా భార్యను భర్త హత్య చేసిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది.ప్రియుడితో వెళ్ళి పోయిన భార్య, భర్త ఫిర్యాదువివరాల ప్రకారం, తన భార్య ప్రియుడితో వెళ్ళిపోగా, తిరిగి తీసుకొస్తూ భార్య ప్రాణం తీసిన ఘటన అందరినీ షాక్ కి గురి చేసింది. మార్చి 30న భార్య ప్రియుడితో కలిసి వెళ్లిపోయిందని భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆమె జడ్చర్లలో తన ప్రియుడితో ఉన్నట్లు గుర్తించారు.పోలీసుల సాయంతో భార్యను తిరిగి తీసుకొచ్చే క్రమంలో భర్త ఘాతుకంఅనంతరం పోలీసులు భర్తను వెంట తీసుకుని అక్కడికి వెళ్లి మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆపై ఆమెను భర్తతో కలిసి తిరిగి తీసుకువస్తుండగా, మార్గమధ్యలో సదాశివపేట మండలం నందికంది వద్ద భర్త ఊహించని ఘాతు కానికి పాల్పడ్డాడు. కారులో



ప్రయాణిస్తున్న సమయంలో భార్య వివాహేతర సంబంధంపై కోపంతో ఉన్న భర్త ఆవేశానికి లోనై ఆమెపై దాడి చేశాడు.భార్య మృతి .. భర్తను అరెస్ట్ చేసిన పోలీసులుతీవ్ర ఆగ్రహంతో ఆమె గొంతు కోసి హత్య చేశాడు. ఈ సంఘటన ఒక్కసారిగా అక్కడున్న వారిని షాక్‌కు గురి చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి భర్తను అదుపులోకి తీసుకున్నారు.హత్యకు గల పూర్తి కారణాలు, ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఊహించని విధంగా జరిగిన ఈ దారుణ ఘటనకు పోలీసులు సైతం ఖంగు తిన్నారు. కుటుంబ కలహాలు, అనుమానాలు ఎంతటి దారుణాలకు దారి తీస్తాయో ఈ సంఘటన మళ్లీ గుర్తు చేసింది.

# 170 ఎకరాల్లో కోహెడ పండ్ల మార్కెట్ ఏర్పాటు చేసే దాకా పోరాటం చేస్తాం: మంచిరెడ్డి కిషన్ రెడ్డి



హైదరాబాద్:కోహెడ్ మార్కెట్ స్థలాన్ని అమ్మేయాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోంని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. మార్కెట్ కోసం కేసీఆర్ ఇచ్చిన స్థలాన్ని డెవలప్‌మెంట్‌కు ఇస్తారంట అని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేదల మార్కెట్ స్థలాన్ని ఎలా అమ్ముతారని ఆయన ప్రశ్నించారు.రంగారెడ్డి జిల్లా కోహెడ్ పండ్ల మార్కెట్‌ను మాజీ మంత్రి హరీశ్రావు సందర్శించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.ఎన్నికల ముందు మార్కెట్ అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పి నమ్మ బలికారని మంచిరెడ్డి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. మూడు వేల మంది చిన్న వ్యాపారుల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దొంగ వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. 170 ఎకరాల స్థలంలో పండ్ల మార్కెట్ పెట్టే వరకూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రజలకు శుభవార్త.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలు

హైదరాబాద్:ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పలు కీలక చర్యలను చేపడుతుంది. ఈ క్రమం లోనే నిరుపేదలకు కూడా ఆరోగ్య సేవలను చేరువ చేయడం కోసం ప్రభుత్వ ఆసు పత్రు లలో అత్యాధునిక వైద్య సదుపాయాలను అం దుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే హెల్త్ ఏటీఎంలను రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రవేశపెట్టడానికి నిర్ణయం తీసుకుంది.
పైలెట్ ప్రాజెక్టు కింద ఈ హెల్త్ ఏటీఎంల ఏర్పాటువేగవంతమైన రోగ నిర్ధారణ చేసే ఈ యంత్రాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉంటే ఈ ఏటీఎంల ద్వారా పరీక్షలు నిర్వహించడం సులభతరమవుతుంది. ఇప్పటికే హైదరాబాద్లోని కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి, మలక్ పేట ఏరియా ఆసుపత్రులలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ హెల్త్ ఏటీఎంలను ప్రయో గాత్మకంగా ఏర్పాటు చేసి పరీక్షించారు.




ఈ ప్రయోగాలు విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా వీటిని విస్తరించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా ఔట్ పేషెంట్ల రద్దీ ఎక్కువగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ వర్గాలు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ హెల్త్ ఏటీఎంల పనితీరు, రోగ నిర్ధారణలో వాటి కచ్చితత్వాన్ని నిర్ధారించడం కోసం చాలా విస్తృతమైన పరీక్షలను నిర్వహించారు. వీటిలో టెస్టులు చేయించుకున్న రోగులను మూలాలను మళ్లీ డయాగ్నోస్టిక్ సెంటర్లకు పంపించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ హెల్త్ ఏటీఎంలను ఏర్పాటుప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్ లలోను వారికి మళ్లీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రైవేట్ డయాగ్నస్టిక్స్ సెంటర్ల వైద్య పరీక్షల ఫలితాలతో, హెల్త్ ఏటీఎంల ఫలితాలు సరిపోలడంతో అవి సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని, రిపోర్ట్ లు కచ్చితంగా ఇస్తున్నాయని ధ్రువీకరించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు.
పేషెంట్ ల రద్దీ అధికంగా ఉండే ఆసుపత్రులలో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా, ప్రజలకు వేగంగా ఆరోగ్య సేవలను అందించవచ్చని వారు చెబుతున్నారు. నిమిషాల వ్యవధిలోనే ఈ హెల్త్ ఏటీఎంలు 132 రకాల మెడికల్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా పూర్తి చేస్తాయని చెబుతున్నారు. ఈ అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ మెడికల్ పరికరాలతో పనిచేసే హెల్త్ ఏటీఎంలు అన్ని ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను డాక్టర్ తో సంబంధం లేకుండానే పూర్తి చేస్తాయి.ఈ వ్యాధులపై రాపిడ్ టెస్ట్ లుఅవి రోగుల శరీరాన్ని స్కాన్ చేసి బిపి గుర్తిస్తాయి. రక్తంలో ఆక్సిజన్ స్థాయిలను, బరువు, ఎత్తు, శరీర ఉష్ణోగ్రత వంటి కీలక వివరాలను వేగంగా గుర్తిస్తాయి. అంతేకాదు మలేరియా, డెంగ్యూ, యూరిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ, షుగర్ వంటి రాపిడ్ టెస్ట్ లను కూడా ఈ యంత్రాలు తక్షణమే నిర్వహిస్తాయి. అంతేకాకుండా, ఇవి రోగుల డిజిటల్ హెల్త్ రికార్డ్‌ను కూడా తయారు చేసి భద్రపరుస్తాయి. వైద్య పరీక్షలు పూర్తయ్యాక, దీని ద్వారానే డాక్టర్‌తో సంప్రదించే అవకాశం కూడా రోగులకు లభిస్తుంది.హెల్త్ ఏటీఎం మెషీన్ల అభివృద్ధిఒక ప్రైవేట్ సంస్థ ఈ హెల్త్ ఏటీఎం మెషీన్లను అభివృద్ధి చేయగా, వాటిని రెండు నెలల పాటు క్షుణ్ణంగా పరీక్షించారు. ఈ హెల్త్ ఏటీఎంల రాకతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల బాగా తగ్గి, అందనున్నాయి.

# బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా.. కాంగ్రెస్ శ్రేణులను నిలదీసిన వంటేరు ప్రతాప్ రెడ్డి




హైదరాబాద్:గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసి వేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమి తమయ్యాయి. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేశారని తెలిపారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్ మెంట్‌కు దాడుల సమాచారం ఉందా లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు హామీలపై దృష్టి సారించాలని సూచిం చారు. హామీలను మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేయడమేంటని వంటేరు ప్రతా ప్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాప్ర తినిధులంతా వారి ఆఫీసుల్లో మోదీ ఫొటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా అని ప్రశ్నించారు.

# తెలంగాణలో ఎన్డీఏ కూటమి, పొత్తుల పై తేల్చేసిన బీజేపీ

హైదరాబాద్:తెలంగాణలో రాజకీయ లెక్కలు మారు తున్నాయి. కొత్త పొత్తులు తెర మీదకు వస్తు న్నాయి. తాజాగా చోటు చేసుకుంటున్న పరి ణామాలు సమీకరణాలను మార్చేస్తున్నాయి. దీంతో, రానున్న గ్రేటర్ తో సహా అన్ని ఎన్ని కల్లో కొత్త పొత్తులు ఖాయమనే చర్చ మొద లైంది. గ్రేటర్ ఎన్నికల్లో ఏపీ తరహాలో ఎన్డీఏ పొత్తు ఉంటుందని కొంత కాలంగా పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. ఈ పొత్తుల చర్చ వేళ బీజేపీ చీఫ్ తమ విధానం స్పష్టం చేసారు. పొత్తుల లెక్కల పై క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్పష్టం చేశారు. అసెంబ్లీ



ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఎదుర్కొనేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తేల్చి చెప్పారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 3 మేయర్ స్థానాలను బీజేపీ తన ఖాతాలో వేసుకు ంటుందని ధీమా వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని, ఆ వైఫల్యాలను సమీక్షించుకుని లోపా లను సవరించుకున్నామని వెల్లడించారు. ప్రపంచ దేశాలన్నీ యుద్ధభయంతో భయపడు తుంటే..దేశ ప్రజలు మాత్రం మోదీ నాయకత్వంలో ప్రశాంతంగా, సురక్షితంగా ఉన్నారని రాంచందర్ రావు అన్నారు. లాక్‌డౌన్ విధించే అవకాశమే లేదని తెలిపారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా, రాహుల్ గాంధీకి రూ.1000 కోట్లు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన ఆరోపించారు. సీఎం మొదటగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి, పరిపాలనపై దృష్టి సారించాలని సూచించారు.తెలంగాణలో ఒంటరి పోరుకే బీజేపీ మొగ్గుఅదే విధంగా హైడ్రా పేరుతో ప్రభు త్వం సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోందని, అధికారం లో కి వచ్చాక కూల్చివేతలే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పి, డొక్కు బస్సులను నడపడం వల్ల ఆర్టీసీ వ్యవస్థ కుప్పకూలింద ని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో గ్యాస్ కొరత సృష్టించడం వెనక రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం ఉందని రాంచందర్‌రావు ఆరోపించారు. ఖానాపూర్ మున్సిపాలిటీ లో బీజేపీ సాధించిన విజయం ప్రత్యేకమైనదని రాంచందర్‌రావు అన్నారు. కాంగ్రెస్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా కమలం వికసించిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎత్తుగడలను చిత్తుచేస్తూ ఖానాపూర్ మున్సిపాలిటీపై కాషాయజెండా ఎగుర వేయడం చరిత్రాత్మక విజయమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు.

# జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరే వేళ ఊహించని

హైదరాబాద్:జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరుతున్నారా. మరో పార్టీ వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ లో జీవన్ రెడ్డి చేరిక ఖాయమని చెబుతున్న వేళ అనూహ్య ట్విస్ట్ చోటు చేసుకుంటోంది. ఇప్పటి వరకు జీవన్ రెడ్డి చేరే పార్టీ పైన సస్పెన్స్ కొన సాగుతోంది. బీఆర్ఎస్.. బీజేపీ నుంచి జీవన్ రెడ్డికి ఆఫర్లు సిద్ధంగా ఉన్నాయి. తన మద్ద తుదారుల తో సమావేశం అయిన జీవన్ రెడ్డి తన ముందు ప్రత్యామ్నాయాల పైన వివరి ంచారు. కార్యకర్తల సూచనతో ఏ పార్టీలో చేరాలో డిసైడ్ అయ్యారు. ఇందుకు ముహూ ర్తం ఖరారు చేసారు. కాగా, ఇదే సమయంలో కొత్త అంశం తెర మీదకు రావటం తో.. వాట్ నెక్స్ట్ అనే చర్చ మొదలైంది.
కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు




విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొం టుందని జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ కు రాజీనామా చేయటంతో పాటుగా కొత్త పార్టీలో చేరిక పైన తన మద్దతు దారులతో జీవన్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తనకు బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఆఫర్ల గురించి వివరించారు. ఇదే సమయంలో కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ చేసారు. భవిష్యత్ లో బీఆర్ఎస్ కే ప్రజలు పట్టం కట్టే అవకాశం ఉందని మెజార్టీ అభిప్రాయంగా వెల్లడైంది. జీవన్ రెడ్డి ప్రతిపాదన.. కేసీఆర్ సానుకూల స్పందన..!కాగా, ఇదే సమయంలో తనకు బీఆర్ఎస్ లో చేరితో తగిన గుర్తింపు ఇస్తామంటూ ఇచ్చిన హామీ పైన జీవన్ రెడ్డి ముఖ్యులతో చర్చించారు. దీంతో, అందరూ అంగీకరించటంతో మద్దతు దారులతో కలిసి ఈ నెల 13న గులాబీ కండువా కప్పుకోవాలని జీవన్ రెడ్డి నిర్ణయించారు. కాగా.. జగిత్యాలలోనే సభ ఏర్పాటు చేస్తే.. అందులో తాను బీఆర్ఎస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని జీవన్ తాజాగా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. 40 ఏళ్ల సీనియార్టీ ఉండటంతో.. ఆ విధంగా తనకు గౌరవం దక్కాలని కోరుకుంటున్నారు. దీంతో.. కేసీఆర్ పార్టీ ప్లీనరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించి.. అదే సభలో జీవన్ రెడ్డిని తమ పార్టీలో చేర్చుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. కాగా.. జీవన్ రెడ్డితో పాటుగా జిల్లాలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ లో చేరుతారని చెబుతున్నారు. ఇటు కాంగ్రెస్ నేతలు జీవన్ రెడ్డితో పాటుగా ముఖ్యులు ఎవరూ పార్టీ వీడకుండా మంత్రాంగం చేస్తున్నారు. దీంతో, జీవన్ రెడ్డి చేరిన సభ ద్వారా ఉంటుందా.. కేసీఆర్ సమక్షంలో ముందుగా చేరి.. తరువాత సభ ఏర్పాటు చేస్తారా ఉంది.

# బైక్ వేగంగా నడవద్దని మందలించినందుకు.. వ్యక్తిని ఇనుప రాడ్లతో కొట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు



వరంగల్ : వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెచ్చిపోయారు. బైక్ వేగంగా నడుపుతున్నావని మంద లించినందుకు ఓ వ్యక్తిపై కాంగ్రెస్ కార్యకర్తలు ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేశారు.
స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నరావుపేట మండలం బాపునగర్‌కు చెందిన రాజు అనే వ్యక్తి.. వేగంగా బైక్ నడుపుతున్న వారిని మందలించాడు. దీంతో ఆగ్రహించిన వారు ఇనుప రాడ్లు, కర్రలతో అతనిపై దాడి దిగారు. ఈ దాడిలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.
ఈ ఘటనతో బాపునగర్ తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజుపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## విజయవాడలో అగ్ని ప్రమాదం..
# కారు దగ్ధం

విజయవాడ, ఏప్రిల్ 06: నగరంలోని కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ సమీపంలో రహదారిపై కారులో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై.. కారులో ప్రయాణిస్తున్న వారికి తెలిపారు. వారు వెంటనే కారు ఆపి అందులో నుంచి దిగిపోయారు. ఆ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో కారు దగ్ధమైంది.
షార్ట్ సర్క్యూట్ కారణంగానే కారులో మంటలు చెలరేగినట్లు పోలీసులు భావిస్తున్నారు. రద్దీ ప్రాంతమైన కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ వద్ద ఈ



ఘటన చోటు చేసుకోవడంతో.. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేసి.. రహదారిపై నుంచి కారును పక్కకు తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# విద్యార్థులతో పనులు.. ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్

అమరావతి :అంబేద్కర్ కోనసీమ జిల్లా: అంబాజీపేట జిల్లా పరిషత్ పాఠశాలలో దారుణ ఘటన వెలుగు చూసింది. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థులతో పని చేయించడంపై ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ మేరకు విచారణకు ఆదేశాలు జారీ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు సహా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చింది. అసలేం జరిగిందంటే. .అంబాజీపేట జడ్పీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు రెండ్రోజుల కిందట విద్యార్థులతో పనులు చేయించారు. పనులు చేస్తుండగా 8వ తరగతి విద్యార్థి మణికంఠ చేతికి తీవ్రగాయమైంది. దీంతో బాలుడిని హుటాహుటిన అమలాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం కాస్తా ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డాక్టర్ నాగమానస దృష్టికి వెళ్లింది. దీనిపై ఆమె సీరియస్ అయ్యారు. చికిత్సపొందుతున్న బాలుడి వద్దకు కమిషన్ సభ్యురాలు వెళ్లారు. చిన్నారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులను అడిగి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. అనంతరం బాధితుడి తల్లిదండ్రులతోనూ మాట్లాడారు నాగ మానస. అండగా ఉంటామని, అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. మరోవైపు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యతారహితంగా విద్యార్థులతో పనులు చేయించారని ఆగ్రహించారు కమిషన్ సభ్యురాలు. పాఠశాల పరిధిలో బాలల చేత పనులు చేయించడం చట్టవిరుద్ధమని.. ఇది బాలల హక్కులపై ప్రత్యక్ష దాడిగా ఆమె అభివర్ణించారు. ఈ ఘటనపై సమగ్ర నివేదిక తయారు చేసి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు జారీ చేశారు.

## వైసీపీ పెద్ద డ్రామా కంపెనీలా తయారయ్యింది: ఎమ్మెల్సీ అనురాధ

అమరావతి: వైసీపీ రాజకీయ పార్టీలా కాకుండా ప్రజలను మభ్యపెట్టే డ్రామా కంపెనీలా తయారైందని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శాసనసభలో ఒకవైపు అమరావతే రాజధాని అని ఒప్పుకుంటూనే.. బయట మాత్రం రాజధానిపై విషం చిమ్మడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అమరావతి అభివృద్ధిని దోపిడీ అంటున్న వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అసలైన దోపిడీ అంటే ఏంటో తెలుసుకోవాలని మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని వేల కోట్లు సంపాదించడాన్ని దోపిడీ అంటారని.. అక్రమ ఆస్తుల కేసుల్లో ఇరుక్కుని ఏళ్ల తరబడి బెయిల్ మీద తిరగడాన్నీ దోపిడీ అంటారని ఎమ్మెల్సీ అనురాధ చెప్పుకొచ్చారు. దోపిడీ అంటే..పోలవరం ప్రాజెక్టు పని మొదలు పెట్టకుండానే మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో నిధులు వెనకేసుకోవడమే దోపిడీ అని.. మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్స్ లేకుండా నగదు వసూళ్లు చేయడాన్ని కూడా దోపిడీ అంటారని జగన్‌కు చురకలు అంటించారు. మైనింగ్ లీజుల పేరుతో దోచుకోవడం అసలైన స్కామ్ అంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 22ఏ పేరుతో విశాఖలో వేల ఎకరాల చుక్క భూములను కబ్జా చేయడాన్ని దోపిడీ అంటారని ఎమ్మెల్సీ అనురాధ ఆరోపించారు. అమరావతి అంటే కేవలం భూములు కాదు.. అది ఐటీ హబ్, స్పోర్ట్స్ సిటీ, యూనివర్సిటీలు, వేల మంది యువతకు ఉపాధి కల్పించే గ్లోబల్ సెంటర్ అని కొనియాడారు. ఏపీ రాజధాని లేని పరిస్థితిని చూసి దేశమంతా జాలిపడుతోందని, ఇతర రాష్ట్రాల ఎంపీలు సైతం పార్లమెంట్‌లో ఈ విషయంపై మాట్లాడటం వైసీపీ నైతిక ఓటమికి నిదర్శనమని చెప్పుకొచ్చారు.ప్రెస్ మీట్లతో బురద..రాజధానిని ఎలా



దెబ్బతీయాలా అనే కుట్రతోనే వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారితో ప్రెస్ మీట్లు పెట్టించి బురద చల్లుతున్నారని ఆగ్రహించారు ఎమ్మెల్సీ. రాజధానిపై ఒక స్పష్టమైన విజన్ లేకపోగా అమరావతిపై ఇన్ని అబద్ధాలు ఆడటం కేవలం కక్ష సాధింపు చర్యే అంటూ నిప్పులు చెరిగారు. గతంలో చెప్పిన మాటలకు ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదని.. జగన్ ఆడిన అబద్ధాలన్నింటినీ మంత్రి లోకేశ్ వీడియోల సాక్ష్యంతో సహా బయటపెట్టారని తెలిపారు. మంత్రి లోకేశ్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కేవలం బురద చల్లడమే లక్ష్యంగా వైసీపీ నాయకత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. సీఎం చంద్రబాబుపై నమ్మకంతో రాజధాని కోసం 30 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగాన్ని అవమానించడం తగదని వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్‌కు ఎమ్మెల్సీ అనురాధ హితవు పలికారు. జగన్‌ది కాలక్షేపం..బాధ్యత లేకుండా ప్రవర్తించినందుకే ప్రజలు వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారని అనురాధ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్ట్ అంటే ఏంటో తెలుసుకోకుండా రాజధానిపై అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. రాజధాని లాంటి సీరియస్ అంశాలపై చర్చ వస్తే.. సమాధానం చెప్పలేక 'మావిగన్' అని అర్థం లేని పదాలతో కాలక్షేపం చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

## కోస్తా జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు: వాతావరణ శాఖ

విశాఖపట్నం, ఏప్రిల్ 06: కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సోమవారం వెల్లడించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వివరించింది. ఒడిశా, దక్షిణ కోస్తా ప్రాంతాల్లోని ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని విశాఖపట్నంలోని వాతావరణ శాఖ వివరించింది. ఈ నేపథ్యంలో రాగల 24 గంటల్లో శ్రీకాకుళం, పార్వతీపురం, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, అల్లూరి సీతారామరాజు మన్యం, తూర్పు గోదావరితోపాటు ఏలూరు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగిలిన జిల్లాల్లో ఒక మోస్తరు వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. దీంతో కోస్తా తీరం వెంబడి గంటకు 45 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతా వరణ శాఖ వెల్లడించింది.



మరోవైపు రాష్ట్రంలోని పలు జిల్లాలో సోమవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు స్పష్టం చేశారు.

## క్రికెట్ మ్యాచ్ ఆడుతుండగా గొడవ.. డిగ్రీ విద్యార్థి దారుణ హత్య



విశాఖపట్నం:సరదాగా సాగాల్సిన క్రికెట్ మ్యాచ్ ఓ యువకుడి ప్రాణం తీసింది. ఆటలో తలెత్తిన వివాదం కారణంగా ఓ డిగ్రీ విద్యార్థిని కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఏపీలోని విశాఖపట్నంలో ఈ ఘోరం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. విశాఖలోని పెదగదిలి కొండవాలు ప్రాంతానికి చెందిన డోల అజిత్ (23) స్థానిక కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో మధ్యాహ్నం తన స్నేహితులతో క్రికెట్ ఆడేందుకు బయటకు వెళ్లాడు. మ్యాచ్ సమయంలో అజిత్ టీమ్‌కు.. అదే ప్రాంతానికి చెందిన కిశోర్ అనే వ్యక్తికి మధ్య చిన్న ఘర్షణ తలెత్తింది. గ్రౌండ్‌లో ఉన్న స్నేహితులు సర్దిచెప్పడంతో అప్పటికి వివాదం సద్దుమణిగింది.అయితే అజిత్, కిశోర్ మధ్య కొంతకాలంగా గొడవలు ఉన్నాయి. గత వారం జరిగిన పోలమాంబ పండుగ సమయంలోనూ ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. అప్పుడు జరిగిన అవమానాన్ని కిశోర్ మనసులో పెట్టుకున్నాడు. ఇంతలోనే మరో వివాదం జరగడంతో అజిత్‌పై కక్షపెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి ఫుల్లుగా తాగి పెదగదిలి కూడలిలో ఒంటరిగా వెళ్తున్న అజిత్‌తో కిశోర్ గొడవ పెట్టుకున్నాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో అజిత్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు.

# మూలపేట పోర్టుపై విష ప్రచారం.. వైసీపీపై మంత్రుల ఫైర్


శ్రీకాకుళం, ఏప్రిల్ 6: మూలపేట పోర్టును మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు ఈరోజు(సోమవారం) పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ మాట్లాడుతూ.. మూలపేట పోర్టును పరిశీలించామని.. ప్రాజెక్ట్ నిర్మాణంపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వాసుల చిరకాల ఆకాంక్ష మూలపేట పోర్టు అని అన్నారు. రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టామని.. 1,524 ఎకరాల్లో 4 బెర్త్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మూలపేట పోర్టును 2026 నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా



పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు.
గత ప్రభుత్వంలో 20 శాతం పనులు మాత్రమే చేశారని.. ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తైనట్లు మంత్రి తెలిపారు. 20 నెలల్లోనే 49.63 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. కర పత్రిక అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీపై విరుచుకుపడ్డారు. పోర్టు కోసం కావల్సిన ఉప్పు భూముల విషయంలో వైసీపీ చిత్తశుద్ధితో పని చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఉప్పు భూముల కోసం కేంద్రంతో సంప్రదింపులు చేశామని.. 385 ఎకరాల ఉప్పు భూములను లీజ్‌పై కేంద్ర కేటాయించిందని వివరించారు.
వైసీపీ నేతలు 20 నెలల తరువాత రాజకీయం చేస్తున్నారని.. ఈ 20 నెలలు నిద్ర పోయారా అంటూ మంత్రి ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసమే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర ప్రజలు అందుకే బుద్ధి చెప్పారన్నారు. రాజధాని అని చెప్పినా ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. ప్రజా సమస్యలపై మాట్లాడుదాం రండి అంటూ జగన్, వైసీపీ నేతలకు మంత్రి ఛాలెంజ్ విసిరారు. గతంలో అమరావతికి ఓకే అన్న జగన్.. మోసం చేసి తరువాత మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. జగన్ అభివృద్ధి చేసే నాయకుడు కాదని.. విధ్వంసం సృష్టించే వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్న అమరావతి చట్టబద్ధత బిల్లు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆమోదించి లోక్‌సభ, రాజ్యసభ బిల్లు సోమవారం రాష్ట్రపతి భవన్‌చేరుకుంది. బిల్లుపై న్యాయ నిపుణులను సంప్రదించాక ఈ రోజే రాష్ట్రపతి ఆమోదముద్ర వేసే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి . రాష్ట్రపతి ఆమోదం అనంతరం అమరావతి బిల్లు చట్టరూపం దాల్చనుంది.రాష్ట్ర విభవన నాటి నుంచి నేటి వరకు ఏపీకి రాజధాని లేకుండా పోయింది. 2014లో ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏపీకి నూతన రాజధాని అమరావతి ఉంటుందని అందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో మూడు రాజధానుల పేరిట గందరగోళం సృష్టించారు.అమరావతి రైతులతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ ఏకమై వ్యతిరేకించాయి . 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి కూటమి సర్కార్ అధికారంలోకి రావడం, కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు కీలక




భాగస్వామ్యంగా మారడంతో అమరావతి రాజధానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ వచ్చింది.
చివరకు కేంద్రం సూచనలతో అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ బిల్లుకు తీర్మానం చేసి పంపడం, రెండు రోజుల్లోనే లోక్‌సభ, రాజ్యసభ సమావేశాల్లో ప్రవేశ పెట్టి మూజువాణి
ఓటుతో ఈ తీర్మానానికి ఆమోదం తెలుపడంతో
ఈ బిల్లును రాష్ట్రపతికి పంపారు.

## పేలుడులో గాయపడ్డ కానిస్టేబుళ్లకు అండగా ఉంటాం : ఏపీ హోం మంత్రి



అమరావతి : కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు ఘటనలో గాయపడ్డ పోలీసులను హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పోలీసులకు ధైర్యం చెప్పారు . పోలీసుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత మంగళవారం చల్లపల్లి పోలీసులు దీపావళి సమయంలో సీజ్ చేసిన టపాసులను సీజ్ చేశారు. వీటిని పంచనామాకు సిద్ధం చపేస్తుండగా కిందపడి పేలిపోయాయి.ఈ పేలుడులో ఎస్సై దుర్గావీరాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ తేజ, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజు ఉన్నారు. తీవ్రంగా గాయ పడిన నలుగుర్ని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించారు. ఈపేలుడు దెబ్బకు పోలీస్ స్టేషన్‌లోని ఫర్నీచర్,
బయట నిలిపి ఉంచిన వాహనాలు ధ్వంసమయ్యాయి.

## ఏపీలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి.. మరో నలుగురికి గాయాలు



అమరావతి : ఏపీలోని పలు జిల్లాలో సోమవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందారు. మొక్కజొన్న పరిశ్రమ వద్ద పిడుగుపాటుకు కన్నయ్య అనే కూలీ మృతి చెందాడు. మరో నలుగురుకి గాయాలు కాగా యర్రగొండపాలెం ఆస్పత్రికి తరలించారు. ఎంద్రపల్లిలో నాగయ్య అనే కూలీ పిడుగు పాటుకు గురై మృతి చెందాడు. మృతి చెందిన ఇద్దరు బిహార్ అరారియా జిల్లాకు చెందిన కూలీలుగా గుర్తించారు. ఏలూరు జిల్లాలోని పెదపాడు, పెదవేగి, జంగారెడ్డి గూడెం, బుట్టాయిగూడెం, టి.నర సాపురం, దెందులూరు మండలాల్లో వర్షం కురి సింది. పలు ప్రాంతాల్లో నేలకూలిన భారీ చెట్లు నేల కూలగా ట్రాన్స్‌ఫార్మర్లు

## ఒకవైపు పిడుగులు.. మరోవైపు వడగాలులు.. ఏపీలో భిన్న వాతావరణం.. అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

అమరావతి : ఏపీలో విభిన్న వాతావరణ పరిస్థితులు ఉండనున్నట్లు ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో పిడు గులతో కూడిన వర్షాలు.. మరికొన్ని చోట్ల ఎం డల ప్రభావంతో వడగాలులు వీస్తాయని హెచ్చ రించింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.
ఇవాళ, రేపు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదా వరి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.ఒకవైపు వర్షాలు, పిడు గుపాటులు ఉండగా.. మరోవైపు వడగాలుల హెచ్చరికలను కూడా ఏపీఎస్‌డీఎంఏ జారీ చేసింది. పోలవరం జిల్లాలోని చింతూరు, ఎన్టీఆర్ జిల్లాలోని జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో వడగాలులు వీచే అవ కాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఆదివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా 66 మండలాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని విపత్తుల



నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మన్యం జిల్లాలోని వీరఘట్టం, నెల్లూరు జిల్లాలోని నెల్లూరు పాలెంలో 42.4 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.

# కస్టడీ డెత్ కేసులో 9 మంది పోలీసులకు మరణశిక్ష




**చెన్నై:** కరోనా లాక్‌డౌన్ సమయంలో తమిళనాడులోని సాతంకులంలో జరిగిన కస్టడీ డెత్ కేసులో 9 మంది పోలీసులకు మధురై కోర్టు మరణశిక్ష విధించింది. 2020లో ఈ ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఆ కేసులో ప్రత్యేక కోర్టు ఇవాళ తీర్పును వెలువరించింది. నిందితుల్లో శ్రీధర్, రఘుగణేశ్, మురుగన్, బాలకృష్ణన్, ముత్తురాజ్, చెల్లాదురై, థోమస్ ఫ్రాన్సిస్, సముదురై, వేయిల్‌ముత్తు ఉన్నారు. శ్రీధర్‌కు 15 లక్షల పెనాల్టీ కూడా విధించారు. తండ్రి జయ్‌రాజ్, కుమారుడు బెన్నిక్స్.. ఓ మొబైల్ షాపు నడుపుతున్నారు. అయితే లాక్‌డౌన్ సమయంలో గడువు ముగిసిన తర్వాత కూడా షాపును ఓపెన్ చేసిన కేసులో జూన్ 19, 2020న వాళ్లను అరెస్టు చేశారు. రాత్రంతా తండ్రీకొడుకుల్ని పోలీసులు తీవ్రంగా చిత్రహింస పెట్టారు. ఆ తర్వాత కోవిల్‌పట్టి సబ్‌జైల్‌కు పంపారు. సాతంకులం పోలీస్ స్టేషన్‌లో బాధితులను చిత్రహింస పెట్టినట్లు సీబీఐ దాఖలు చేసిన కేసును కోర్టు ఆమోదించింది. కర్రలు, ఇనుప రాడ్లతో కొట్టడం వల్ల ఆ ఇద్దరూ మరణించినట్లు పోస్టుమార్టమ్‌లో తేలింది. నిందిత పోలీసులు కేసులో తప్పుడు రికార్డులు సృష్టించే ప్రయత్నం చేశారని, దర్యాప్తును అడ్డుకునేందుకు చూశారని ప్రత్యేక కోర్టు చెప్పింది.

# మాజీ సీఎం కొడుకుకు యావజ్జీవ కారాగార శిక్ష.. 2003 నాటి హత్య కేసులో సంచలన తీర్పు



**చత్తీస్‌గఢ్:** చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి తనయుడు అమిత్ జోగికి ఆ రాష్ట్ర హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2003 నాటి హత్య కేసులో తాజాగా తీర్పు వెల్లడించింది. సీనియర్ ఎన్సీపీ లీడర్ అయిన రామావతార్ జగ్గి జూన్ 4, 2003న హత్యకు గురయ్యాడు. పట్టపగలు అందరూ చూస్తుండగానే దుండుగులు అతడిని కాల్చి చంపారు. జగ్గితోపాటు పక్కనే ఉన్న ఆయన ప్రధాన అనుచరుడు విద్యాచరణ్ శుక్లా కూడా ఈ కాల్పుల ఘటనలో మరణించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు అజిత్ జోగి తనయుడు అమిత్ జోగి సహా 31 మందిని నిందితులుగా గుర్తించారు. ఈ కేసుపై విచారణ జరిపిన రాయ్‌పూర్ కోర్టు 28 మందిని నిందితులుగా గుర్తించింది. వారికి శిక్షలు ఖరారు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కానీ, సరైన ఆధారాలు లేని కారణంగా అమిత్ జోగిని నిర్దోషిగా ప్రకటించింది. ఈ తీర్పు 2007లో వెలువడింది. అయితే, హత్యకు గురైన జగ్గి తనయుడు సతీష్ జగ్గి మాత్రం తన న్యాయపోరాటాన్ని ఆపలేదు. రాయ్‌పూర్ కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఈ తీర్పు సరైంది కాదని, అమిత్ జోగిని కూడా శిక్షించాలని కోరాడు. అయితే, సుప్రీం కోర్టు ఈ కేసును చత్తీస్‌గఢ్ హైకోర్టుకు అప్పగించింది. తిరిగి విచారణ ప్రారంభించాలని సూచించింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు తాజాగా తీర్పు వెల్లడించింది. చీఫ్ జస్టిస్ రమేష్ సిన్హా, జస్టిస్ అరవింద్ కుమార్ వర్మ ఆధ్వర్యంలోని ధర్మాసనం 2007 నాటి తీర్పును కొట్టివేసింది. ఈ హత్యలో అమిత్ జోగి పాత్రను గుర్తించింది.

అతడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది. అలాగే, రూ.వెయ్యి జరిమానా కూడా విధించింది. మరోవైపు, ఈ తీర్పుపై అమిత్ అసహనం వ్యక్తం చేశాడు. తనపై ఆధారాలు లేకుండానే శిక్ష విధించారని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని ప్రకటించాడు. అమిత్ ప్రస్తుతం జనతా కాంగ్రెస్ చత్తీస్‌గఢ్ పార్టీ నేతగా కొనసాగుతున్నాడు. ఇంకోవైపు, రామావతార్ జగ్గి తనయుడు సతీష్ జగ్గి మాత్రం ఈ తీర్పుపై హర్షం వ్యక్తం చేశాడు.

# బీజేపీలో చేరిన టెన్నిస్ దిగ్గజం పేస్‌కు ఎక్స్ కేటగిరి భద్రత



**పశ్చిమబెంగాల్:** భారత టెన్నిస్ దిగ్గజం బీజేపీ నేత లియాండర్ పేస్ ఎక్స్ కేటగిరీ భద్రత కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రిత్వశాఖ వెల్లడించింది. త్వరలో ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది. పశ్చిమబెంగాల్ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో లియాండర్ పేస్ ఇటీవల బీజేపీ లో చేరారు. ఈ క్రమంలో పేస్ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం పేర్కొన్నది. ఇందులోభాగంగా సీఐఎస్ఎఫ్ సిబ్బందిని నియమించనున్నట్లు తెలుస్తున్నది. అయితే బీజేపీలో చేరిన వారం రోజుల్లోనే కేంద్రం ఆయనకు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పించడం గమనార్హం. కోల్‌కతాలో పుట్టిన లియాండర్ పేస్.. దిగ్గజ టెన్నిస్ క్రీడాకారుడిగా గుర్తింపు పొందారు. తన కెరీర్‌లో ఏకంగా 18 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచారు. అందులో 10 మిక్స్‌డ్ డబుల్స్‌లో, 8 పురుషుల డబుల్స్‌లో నెగ్గారు. లియాండర్ పేస్ 2021లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పుడు ఆయన టీఎంసీ తరఫున ప్రచారం చేశారు. ఇటీవల బీజేపీలో చేరారు. బెంగాల్‌కు రెండు దఫాలుగా ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# యూసీసీ, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై అందరూ చర్చిస్తున్నారు



**న్యూఢిల్లీ:** ఉమ్మడి పౌరస్మృతి, వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి తమ ప్రభుత్వం పాజిటివ్ కోణంలో ఆలోచిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ పార్టీ అమలు చేయాల్సిన ఎజెండాల్లో ఆ రెండూ మిగిలి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే వీటి గురించి దేశ ప్రజలు సీరియస్‌గా ఆలోచిస్తున్నారన్నారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వర్చువల్‌గా కార్యకర్తలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ వారిని టార్గెట్ చేసిందన్నారు. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అనేక బీజేపీ మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఆ రాష్ట్రాల్లో హింస అనేది రాజకీయ సంస్కృతిగా మారిందన్నారు. తమ మిషన్ ఇంకా కొనసాగుతోందని, ఉమ్మడి పౌరస్మృతితో పాటు వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి దేశంలో తీవ్ర చర్చ జరుగుతోందని, పాజిటివ్ కోణంలో ముందుకు వెళ్తున్నామన్నారు. వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కింద లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తారు. ఇక యూసీసీ కింద ఏ మతస్థులవారైనా పెళ్లి, దత్తత లాంటి ఇతర అంశాల్లో అందరికీ ఒకే విధంగా చట్టాన్ని రూపొందించనున్నారు. ప్రతి సవాల్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ కృషి చేస్తున్నట్లు ప్రజలు గుర్తించారని మోదీ అన్నారు. గతంలో పాజిటివ్ ఫలితాలు సాధించామని, భవిష్యత్తులోనూ పాజిటివ్ ఫలితాలు ఉంటాయన్నారు. బ్రిటీష్ కాలం నాటి వందల సంఖ్యలోని నల్ల చట్టాలను రద్దు చేశామని, ప్రజాస్వామ్య బద్ధంగా కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించామని, జనల్‌క్యాటగిరీలో పేదల పిల్లలకు 10 శాతం కోటా, ట్రిపుల్ తలాక్, పౌరసత్వ సవర్ణ బిల్లు, అయోధ్యలో రామాలయ నిర్మాణం సంపూర్ణమయ్యాయి. బీజేపీ పార్టీ కార్యకర్తలు తమ స్వంత పార్టీని తల్లి తరహాలో చూసుకుంటారన్నారు. పార్టీ ఫౌండేషన్ డే అనేది రాజకీయ ఈవెంట్ కాదు అని, అది భావోద్వేగమైందన్నారు.

# కుమార్తెకు విడాకులైతే కుటుంబం సంబురాలు చేసుకుంది..



**ఉత్తరప్రదేశ్:** సాధారణంగా ఎవరైనా పెళ్లిళ్లు, పండుగలు, పెళ్లిరోజులు, పుట్టినరోజులు, ఇతర శుభ సందర్భాల్లో సంబురాలు చేసుకుంటారు. కానీ, ఓ రిటైర్డ్ న్యాయమూర్తి కుటుంబం మాత్రం ఆయన కుమార్తె విడాకుల వేడుకను సంబు రంగా జరుపుకుంది. బ్యాండ్ బాజాలు, మేళతాళాలు, ఆటపాటలు, విందు భోజనాలతో అచ్చం పెళ్లి మాదిరిగానే వేడుక నిర్వహించింది. ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో ఈ ఘటన జరిగింది. మేరఠ్‌కు చెందిన రిటైర్డ్ జడ్జి డాక్టర్ జ్ఞానేంద్ర కుమార్ శర్మ కుటుంబం సంప్రదాయ సామాజిక వైఖరులకు పూర్తి భిన్నంగా కుమార్తె విడాకుల మంజూరును ఓ వేడుకలా జరుపుకున్నది. సైకాలజీలో పీజీ చేసిన శర్మ కుమార్తె ప్రణీత వశిష్ఠకు 2018లో ఆర్మీ మేజర్‌తో వివాహమైంది. దంపతుల మధ్య వివాదాల నేపథ్యంలో మేరఠ్‌లోని కుటుంబ న్యాయస్థానం ఆమెకు విడాకులు మంజూరు చేసింది. ప్రణీత కోర్టు నుంచి బయటకు రాగానే కుటుంబసభ్యులు పూలమాలలు వేసి, మేళ తాళాలతో ఊరేగింపుగా పుట్టింటికి తీసుకుని వెళ్లారు.

# బంగ్లాదేశ్ సరిహద్దు జలాల్లోకి మొసళ్లు, పాములు.. చొరబాట్లకు చెక్ పెట్టేందుకు బీఎస్ఎఫ్ యోచన



**బంగ్లాదేశ్:** సరిహద్దుల్లో చొరబాట్లకు, నేరపూరిత కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు సరిహద్దు భద్రతాదళం సరికొత్త ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. సరిహద్దుల్లో కీలకమైన నదీ పరివాహక ప్రాంతాల్లోకి పాములు మొసళ్ల వదలాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సరిహద్దు జల్లాల్లోకి మొసళ్లు, పాములను వదలడం ఎంతవరకు సాధ్యమో పరిశీలించాలని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ తన ప్రాంతీయ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపినట్లు జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి.

కాగా ఈ ప్రతిపాదనల వెనుక కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 'ఈ ఆలోచన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, దీని అమలులో అనేక సవాళ్లు ఉన్నాయని నేషనల్ మీడియా పేర్కొన్నది. పాములు, మొసళ్లను తొలుత సేకరించాలని, నదీతీర ప్రాంత ప్రజలపై వాటి ప్రభావం ఎలా ఉంటుందనేది అధ్యయనం చేయాలని చెప్పినట్లు ఓ బీఎస్ఎఫ్ అధికారిని ఉటంకిస్తూ మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌తో భారత్‌కు ఉన్న సరిహద్దు వద్ద రక్షణపరంగా ప్రధాన బాధ్యత బీఎస్ఎఫ్‌దే. దేశ తూర్పు సరిహద్దు వెంబడి (బంగ్లాదేశ్ వైపు) స్మగ్లింగ్, చొరబాటు కార్యకలాపాలపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాటికి చెక్ పెట్టేందుకు పలు ఆలోచనలు చేస్తున్నప్పటికీ.. ఈ ప్రాంతానికి ఎప్పుడూ వరద ముప్పు పొంచి ఉంటుంది. దాంతో ఫెన్సింగ్ వేయడం క్లిష్టంగా మారింది. మరోవైపు తూర్పు సరిహద్దులో జనసాంద్రత కూడా అధికమే. ఫెన్సింగ్‌కు ప్రత్యామ్నాయంగా సరీసృపాలను ఉంచాలన్న ఆలోచన ఉన్నప్పటికీ.. సరిహద్దుకు ఇరువైపులా నివసించే ప్రజలకు అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. వరదల సమయంలో అవి జనావాసాలకు కొట్టుకొచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రస్తుతం ఈ అన్ని అంశాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# ట్రెక్కింగ్ చేస్తూ తప్పిపోయిన కేరళ యువతి క్షేమం.. నాలుగు రోజులకు దొరికిన ఆచూకీ



**కేరళ:** కేరళ నుంచి కర్ణాటకకు వచ్చి ట్రెక్కింగ్ చేస్తూ తప్పిపోయిన జీఎస్ శరణ్య అనే యువతి ఆచూకీ దొరికింది. నాలుగు రోజుల తర్వాత ఆమెను రెస్క్యూ టీమ్ గుర్తించింది. దీంతో ఉత్కంఠకు తెరపడింది. కేరళలోని కోజికోడ్ జిల్లాకు చెందిన జీఎస్ శరణ్య అనే ఐటీ ఉద్యోగిని ట్రెక్కింగ్ కోసం గత బుధవారం కర్ణాటక వచ్చింది. కొడుగు జిల్లా, తడియండమోల్ ప్రాంతంలో పర్వతారోహణకు వెళ్లింది. బుధవారం స్థానికంగా ఒక ఇంట్లో బస చేసి, గురువారం ఉదయం పర్వతారోహణకు వెళ్లింది.


అటవీ అధికారులు ఆమెను చెక్ పాయింట్ వద్ద వివరాలు సేకరించి, వేరే బృందంతో కలిసి పంపించారు. ఎనిమిది గంటలకు అందరితో కలిసి వెళ్లింది. 10.40 గంటలకు పర్వతారోహణ పూర్తి చేసుకుని బయల్దేరారు. ఈ క్రమంలో తను వేగంగా నడవడం, బృందంలోని మిగతా వారు కూడా తలోదిక్కుకు వెళ్లడం.. ఇలా చివరికి తను ఒంటరిగానే మిగిలిపోయింది. అయినప్పటికీ వేరే వాళ్లతో కలవడానికి ప్రయత్నించింది. కానీ, ఒక్కరు కూడా కనిపించలేదు. మధ్యాహ్నం తర్వాత తను బసచేసిన ఇంటి యజమానికి ఫోన్ చేసి విషయం చెప్పింది. తాను తప్పిపోయానని సాయం చేయాలని కోరింది. ఇక తన స్నేహితులకు ఫోన్ చేసేలోపే ఫోన్ ఛార్జింగ్ అయిపోయింది. ఈ సమయంలో తను సాయం కోసం ఎదురుచూసింది. తను తప్పిపోయానని గ్రహించి ఒక చిన్న నీటి ప్రవాహం వద్ద ఉన్న రాయి మీద ఎదురుచూస్తూ ఉండిపోయింది. తనను వెతుక్కుంటూ ఎవరైనా వస్తారని నమ్మింది. నీళ్లు మాత్రమే తాగి.. ఈ సమయంలో తను అక్కడ ఉండటానికి ఆహారం, నీరు లేవు. దీంతో నీటి ప్రవాహం వద్ద బాటిల్‌లో నీళ్లు తెచ్చుకుని, తాగి, తనను తాను రక్షించుకుంది. వేరే మార్గంలో వెళ్లడానికి ప్రయత్నించినా, అది చివరికి దట్టమైన అడవిలోకి తీసుకెళ్లింది. అందుకే, ఆ రాయి ఉన్న చోటే ఉండిపోయింది. ఏనుగులు వంటి అటవీ జంతువులు ఉన్న పెద్దగా భయపడలేదని తెలిపింది. ఇలా నాలుగు రోజులు ఆ రాయి వద్దే ఉండిపోయింది. మరోవైపు నాలుగు రోజులుగా ఆమె కోసం అటవీ అధికారులు, పోలీసులు గాలించారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఆమెను సహాయక బృందాలు గుర్తించాయి. దీంతో ఆమెను సురక్షితంగా అడవి నుంచి బయటకు తీసుకొచ్చారు. ట్రెక్కింగ్ చేస్తూ తప్పిపోయినప్పటికీ, ట్రెక్కింగ్ చేయడం మాత్రం మానబోనని తెలిపింది.

# హార్ముజ్ జలసంధి దాటిన మరో భారత చమురు నౌక.. రెండు రోజుల్లో ఇండియా చేరుకోనున్న గ్రీన్ ఆశ



**గుజరాత్:** హార్ముజ్ జలసంధిలో భారత నౌకలు సహా అనేక దేశాలకు చెందిన నౌకలు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. అయితే, వాటిలో భారత నౌకలు ఒక్కొక్కటిగా జలసంధి దాటుతున్నాయి. ఇప్పటివరకు ఎనిమిది నౌకలు హార్ముజ్ దాటగా.. ఇప్పుడు తొమ్మిదో నౌక కూడా హార్ముజ్‌ను దాటినట్లు తెలుస్తోంది. గ్రీన్ ఆశ అనే ఎల్పీజీ కలిగిన నౌక ఆదివారం విజయవంతంగా ఈ జలసంధిని దాటినట్లు తెలుస్తోంది. ఇది జలసంధిని దాటిన తొమ్మిదో భారత నౌక. ఇంతకుముందు గ్రీన్ శాన్వి అనే ఎనిమిదో నౌక శుక్రవారం హార్ముజ్‌ను దాటింది. ఈ నౌకలో 46,650 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ నౌక గుజరాత్‌లోని దహేజ్ చేరుకోనుంది. గ్రీన్ ఆశ నౌక 24-36 గంటల్లో ఇండియన్ పోర్టు చేరుకోనుంది. మరోవైపు ఈ నౌకకు ఇండియన్ నేవీ రక్షణగా ఉంటోంది. 'ఉర్జా సురక్ష' పేరుతో ఆపరేషన్ చేపట్టిన ఇండియన్ నేవీ.. హార్ముజ్ నుంచి వచ్చే మన నౌకలకు రక్షణ కల్పిస్తోంది. ఆ నౌకలను కమ్యూనికేట్ చేయడం, నావిగేషనల్ గైడెన్స్ ఇవ్వడం చేస్తోంది. అయితే, సైనిక నౌకలకు ఈ మార్గంలో ప్రవేశం లేదు. అయితే, ఈ మార్గంలో చమురు నౌకలు వెళ్లేందుకు అవసరమైన సూచనలు, ఆదేశాల్ని మాత్రమే జారీ చేస్తాయి. ఇక, భారత నౌకలకు రక్షణ కోసం ప్రభుత్వం దౌత్య చర్యలు చేపట్టింది. ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతూ మన నౌకలు సురక్షితంగా ఇండియా చేరేలా ప్రయత్నిస్తోంది. ఈ విషయంలో ఇరాన్ కూడా సాయం చేస్తోంది. ఇంకా పలు భారత నౌకలు హార్ముజ్ వద్ద చిక్కుకుపోయాయి. మరో నౌక కూడా ఇక్కడ్నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు కొరత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వరుసగా నౌకలు ఇండియాకు వస్తుండటం ఎంతో కొంత ఊరట కలిగిస్తుంది. ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. అప్పటినుంచి ఈ మార్గంలో వచ్చే నౌకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కొన్ని నౌకల్ని మాత్రమే ఇరాన్ అనుమతిస్తోంది. ఇక, అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన నౌకలపై మాత్రం పూర్తిగా నిషేధం విధించింది. ఆ దేశాల నౌకలను అనుమతించబోమని తెలిపింది.

# 45 రోజుల పాటు కాల్పుల విరమణ ప్రతిపాదన.. ఇంకా స్పందించని ఇరాన్, అమెరికా



**కైరో:** పశ్చిమాసియా సంక్షోభాన్ని ఆపేందుకు ఈజిప్ట్, పాకిస్థాన్, టర్కీ దేశాలు ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు చేస్తున్న దాడిని ఆపేందుకు ఆ దేశాలు ఓ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని ప్లాన్‌ను రెఢీ చేసినట్లు భావిస్తున్నారు. హోర్ముజ్ జలసంధి రీఓపెనింగ్ అంశంపై ఇరాన్, అమెరికా మధ్య తీవ్ర వార్ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ యుద్ధానికి బ్రేక్ వేయాలంటే, 45 రోజల పాటు కాల్పుల విరమణ పాటించాలని పశ్చిమాసియా అధికారులు వెల్లడించారు. శాశ్వతమైన కాల్పుల విరమణ జరగాలంటే, తొలుత ఇరాన్, అమెరికా దేశాలు 45 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకారం తెలుపాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఇరాన్, అమెరికా మాత్రం ఇంత వరకు ఈ ప్రతిపాదనపై ప్రకటన చేయలేదు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగాచి, పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్‌కు కాల్పుల విరమణ ఒప్పందం ప్రతిపాదన అందినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే తాత్కాలిక కాల్పుల విరమణకు ఇరాన్, అమెరికా అంగీకరిస్తాయా లేదా అన్న అంశంపై క్లారిటీ లేదు. అయితే ఆర్థిక నష్టాన్ని కల్పించే వరకు, మరోసారి దాడి చేయబోమని హామీ ఇచ్చే వరకు వెనుకడుగు వేసేది లేదని ఇరాన్ చెబుతోంది. ఇక ట్రంప్ మాత్రం తన వార్నింగ్‌లను జారీ చేస్తూనే ఉన్నారు. హోర్ముజ్ నుంచి ఇరాన్ తప్పుకోకుంటే, ఇరానీ బ్రిడ్జులు, విద్యుత్తు స్టేషన్లను పేల్చివేస్తానని బెదిరించారు. యాక్సియోస్ వెబ్‌సైట్‌లో తాత్కాలిక కాల్పుల విరమణ ప్రతిపాదనకు చెందిన సమాచారం రిలీజైంది. ప్రతిపాదిత ఒప్పందంపై సోమవారం ఓ అగ్రిమెంట్ జరిగే అవకాశాలు ఉన్నట్లు కొన్ని వర్గాలు చెబుతున్నాయి. రెండు దశల్లో ఈ డీల్ జరగనున్నది. తొలుత సీజ్‌ఫైర్ ఆ తర్వాత తుది అగ్రిమెంట్ ఉంటుంది. కాల్పుల విరమణ సమయంలో హోర్ముజ్ తెరుస్తారు.

# సర్పంచులకు ఘన సన్మానం

- గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి
- మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



**రంగారెడ్డి ఏప్రిల్ 7** :ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మాల సర్పంచ్ లకు మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిమాయత్ నాగర్ లోని ఎం.ఎస్.ఎస్. గార్డెన్, లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని గ్రామాలలో మాల కులానికి చెందిన వ్యక్తులు సర్పంచులుగా ఎన్నుకోబడిన సందర్భంగా మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ, వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనకు ఎన్నో రోజులుగా గుడికి ,బడికి దూరం చేసిన మనువాద వ్యవస్థ నుండి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడడానికి రాజ్యాగా బద్ధంగా హక్కులు కలిపించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలపారు. మీపై నమ్మకం ఉంచి నీకు ఇచ్చిన ఈ బాధ్యతను గ్రామంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కుల, మత, బేధాలు లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలని ,ప్రస్తుతం రాజ్యాంగ ప్రమాదంలో పడుతుందని దీన్ని కపుడుకోవలని నూతన సర్పంచ్ లకు ,ఉపసర్పంచ్ లకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖుధావన్ పూర్, సర్పంచ్ ఎం.యాదయ్య, ,ఉమ్మెంతల్ సర్పంచ్ జానకి సుభాష్, కండ్లపల్లి సర్పచ్ పవిత్ర అబ్రహం,కడుమూర్ సర్పంచ్ శివశంకర్,కిష్టపూర్ సర్పంచ్ వరలక్ష్మి నర్సిములు, విజయ్, ఉపసర్పంచ్ నగేష్, జపర్ పల్లి, ఉప సర్పంచ్ అంజి, వివిధ గ్రామాల మాల ఉపసర్పంచ్ లు మరియు వార్డుమెంబర్స్ జపర్ పల్లి శ్రీనివాస్,మంచనపల్లి వెంకటయ్య,కంకల్ సురేందర్,,లక్నపూర్ నర్సిములు, వెంకటయ్య,లక్మిదేవ్ పల్లి నవీన్ కుమార్, వివిధ గ్రామాల వార్డ్ సభ్యులకు మాల ఎడ్యుకేషన్ ల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్షులు ఎన్.నర్సిములు, ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు, కార్యవర్గసభ్యులు రాంచెందర్,శ్రీశైలం,మాల మహానాడు నాయకులు సుల్తాన్ పూర్ వెంకటయ్య, కడుమూర్ రాజు, కిష్టపూర్ రాజు,కోళ్ల యాదయ్య,నారాయణ,లక్నపూర్ యా ద య్య, శ్రీనివాస్, జంగయ్య,నర్సిములు,
మీడియా చిలపూర్ రా జు వివిధ గ్రామాల మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక వ్యాపారులపై ప్రత్యేక నిఘా

- న్యూస్ పేపర్ లో వచ్చే ప్రతికూల వార్తలపై ప్రత్యేక దృష్టి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్ ఏప్రిల్ 7 :** ప్రజా వాణి పిర్యాదులు, ప్రతి రోజు న్యూస్ పేపర్ లో వచ్చే ప్రతికూల వార్తలపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.
సోమవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అన్ని శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అధికారులను ఉద్దేశించి కలెక్టర్, మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎన్ ఐ సి లో అప్డేట్ చేసి పంపిస్తామన్నారు. లాగిన్ లో చెక్ చేసి మీ శాఖలకు సంబంధించిన దరకాస్తులకు అప్డేట్ చేయాలనీ తెలిపారు. వ్యవసాయం, పంచాయతి రాజ్, (అక్రమ ఇసుకరవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలి.. ) ఎ డి మైన్స్ , అటవీ శాఖ, ఇంజనీరింగ్ శాఖలు , విద్యుత్, అంగన్వాడి, విద్యా శాఖ, మున్సిపాలిటీలు, ఆర్ అండ్ బి, శాఖలకు సంబంధించిన పెండింగ్ దరకాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవలి కాలంలో ప్రతి రోజు దినపత్రికల్లో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై కూడా ప్రభుత్వం స్పందిస్తోందని, వాస్తవ పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రచురితమైన అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే నివేదికలు డి పి ఆర్ ఓ ద్వార పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ మంగి లాల్ , డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, తహ సిల్దార్లు ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# మరో భూసేకరణపై కాంగ్రెస్ కన్ను...

- ఆందోళనలో రైతులు
- ప్రాణం పోయినా మా భూములు ఇవ్వం..
- జిల్లా కలెక్టర్, కు బట్లచందారం రైతుల వినతి





**పరిగి ఏప్రిల్ 7 :** జిల్లాల్లో భూసేకరణ పేరిట రైతుల భూములు గుంజుకోవడమే రేవంత్ సర్కార్ పనిగా పెట్టుకుంది. కాంగ్రెస్ సర్కార్ ఆడుతున్న చెలగాటం... అమా యక రైతులకు శాపంగా మారింది. నిరుపేద రైతుల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం శరవేగంగా సాగుతున్నది. ఇప్పటికే ఇండస్ట్రియల్ పార్కు పేరిట పరిగి మండలం కాళ్లాపూర్, రాపోలు, గ్రామాల పరిధిలో 1,197 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ విడుదలైంది. భూసేకరణను వ్యతిరేకిస్తూ..భూములు కోల్పోతున్న.. కడ్లాపూర్, రాపోలు, రైతులు, గత 14 రోజులుగా రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, చేస్తూ ప్రభుత్వ తీరుని వ్యతిరేకిస్తున్నారు. రోజుకోచోట భూసేకరణ నోటిషికేషన్‌తో పేద రైతుల భూములు దౌర్జన్యంగా సేకరించే ప్రయత్నం చేస్తుంది. తమ కుటుంబాలకు ఉన్న ఆధారాన్ని గుంజుకొని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చేతుల్లో పెడితే ఎలా బతకాలి? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు భూసేకరణకు వ్యతిరేకంగా రెండు గ్రామాల రైతులు, 14 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే. మరో మూడు గ్రామాలపై ప్రభుత్వం భూసేకరణ పిడుగు వేసింది. అక్రమంగా భూసేకరణకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ.. నోటిఫికేషన్ రద్దు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్, కు వినతి పత్రం అందజేసిన బట్లచందారం, గ్రామ రైతులు, అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ని కలిసి తమ గోడు చెప్పుకొని మా భూములను కాపాడాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.

- దోమ మండలంలో పట్టా భూములపై సర్కార్ కన్ను

దోమ మండల పరిధిలోని మరో మూడు గ్రామాల్లో ఏకంగా 830 ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. కొండాయిపల్లి,లో 371.24 ఎకరాల పట్టా భూమి, అంతారెడ్డిపల్లి,లో 209.03 ఎకరాల పట్టా భూమితో పాటు బట్ల చందారం, 235 ఎకరాల పట్టా భూమి, 12.30 ఎకరాల అసైన్డ్ భూముల్ని తీసుకోనున్నట్టు అందులో పేర్కొన్నారు. టీజీఐఐసీ ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కు కోసం ఈ భూముల్ని సేకరిస్తున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 815.27 ఎకరాల పట్టా భూమిని రైతుల నుంచి తీసుకొని పరిశ్రమలకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మా ప్రాణాలు పోయినా మా భూములు ఇచ్చేది లేదంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేక విధానంపై రైతులు మండిపడుతున్నారు. మా పట్ట భూముల పోతే మేము రోడ్డు మీద పడతామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎప్పుడు ఏ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు పేరిట భూ సేకరణ పిడుగు పడుతుందోనని రైతులు కంటి మీద కునుకులేకుండా ఆందోళన చెందుతున్నారు. కాగా ఇవేవో మారుమూల ప్రాంతాల్లో ఉన్న భూములు కూడా కావు. సరిగ్గా శంషాబాద్-లగచర్ల రేడియల్ రోడ్డుకు సమీపంలోని భూములు కావడంతో అభివృద్ధి ఫలాలను అనుభవించాల్సిన రైతులు, ఇప్పుడు బజారున పడే దుస్థితి నెలకొన్నది. వాపోయారు.

- భూ సేకరణను వెంటనే రద్దు చేయాలి..

**కలెక్టర్ ను కలిసిన రైతులు**

మా జీవనాధారమే మా భూములు వ్యవసాయం చేసుకుంటేనే మా బ్రతుకులు అంటూ.. బోరున విలపిస్తూ.. భూ సేకరణకు సంబంధించి నోటిఫికేషన్లు వెంటనే రద్దు చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్, ను కలిసి రైతుల గోడు వినిపించి వినతి పత్రం ఇచ్చిన బట్ల చందారం గ్రామ రైతులు, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ని కలిసి మా భూములను కాపాడండి సార్ అంటూ.. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రైతులు మాట్లాడుతూ.. మా గ్రామంలో సాగు భూములను గుంజుకొనేందుకు కాంగ్రెస్ సర్కార్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఇండస్ట్రియల్ పార్క్ పేరిట 235 ఎకరాల పట్టాభూమి, 12. 30 ఎకరాల లావణి భూములు, ఉన్నాయి. వాటిని లాక్కొని కంపెనీలు పెడుతారట. మా గ్రామంతోపాటు కొండాయిపల్లి, అనంతరెడ్డిపల్లిలోనూ భూ సేకరణ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. పెద్ద పెద్ద చదువులు చదువుకొని ఉద్యోగాల నోటిఫికేషన్ వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఉన్న కాస్త భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు కంపెనీల పేరుతో మాకు ఉన్న కాస్త భూమిని తీసుకొని మాకు పొట్ట కొట్టకండి అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోతున్న..
బట్ల చందారం, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.


# అధిక శాతం మందికి వస్తున్న కండరాల నష్టం, ఎముకల బలహీనత..

దశాబ్దాలుగా వృద్ధాప్యం, కదలిక సామర్థ్యం, ఎముకలు విరిగే ప్రమాదాలపై జరిగిన చర్చల్లో ఎముకల ఆరోగ్యం ప్రధాన స్థానాన్ని ఆక్రవించింది. సాధారణంగా ఏర్పడే బోన్ మినరల్ డెన్సిటీ స్కాన్ల నుంచి ఆస్టియోపోరోసిస్‌పై విస్తృత అవగాహన వరకు ప్రధాన దృష్టి ఎము కల బలాన్ని కాపాడటంపైనే నిలిచింది. అయితే తాజా పరిశోధనలు ఈ దృక్పథం పూర్తిగా సరిపోదని సూచిస్తున్నాయి. ఇప్పుడు నిపుణులు తంచూ నిర్లక్ష్యానికి గురయ్యే మరో అంశంపై దృష్టి సారిస్తున్నారు. వయస్సు పెరగడం వల్ల క్రమంగా కండరాల పరిమాణం, బలం తగ్గిపోవడం అనే అంశంపై వారు దృష్టిసారించారు. దీన్నే సార్కోపీనియాగా పిలుస్తున్నారు. దీని వల్ల అంగవైకల్యం, శస్త్రచికిత్స లోపాలు, మెటబాలిక్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇది నిశ్శబ్దంగా అబివృద్ధి చెందుతోందని, దీని ప్రభావాలు దీర్ఘకాలం పాటు ఉంటాయని అంటున్నారు. సమతుల్యత నుంచి కదలిక వరకు, పెద్ద శస్త్రచికిత్సల తర్వాత కోలుకునే సామర్థ్యం వరకు అన్నింటినీ ఇది ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు.రెండూ ఒకే వ్యవస్థగా పనిచే స్తాయి. .ఆర్థోపెడిక్ నిపుణులు ఎముకలు, కండరాలు ఒకే వ్యవస్థగా పనిచేస్తాయని స్పష్టం చేస్తున్నారు. ఎముకల సమస్యలను మాత్రమే చికిత్స చేయడం, కండరాల ఆరోగ్యాన్ని పట్టించుకోకపో వడం వల్ల కోలుకునే ప్రక్రియ పరిమితం అవుతుందని, సమస్యలు పెరిగే అవకాశాలు ఎక్కువవుతాయని చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా, కూర్చునే జీవనశైలి సాధారణమవుతుండగా, కండరాల నష్టాన్ని ప్రారంభ దశలోనే ఎదుర్కోవడం స్వతంత్ర జీవనాన్ని కాపాడటానికి, పడిపోవడం నివారించడానికి, మొత్తం జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడానికి అత్యంత సమర్థవంతమైన వ్యూహాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.
కండరాల నష్టం ఎందుకు పెరుగుతున్న సమస్యగా మారుతోంది అనే అంశంపై ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ శువేందు ప్రసాద్ రాయ్ మాట్లాడుతూ ఆర్థోపెడిక్ సంరక్షణలో తాము సంప్రదాయంగా బ్రిక్స్.. అంటే ఎముకలు, సంధులపై దృష్టి పెట్టామని, ఆస్టియోపోరోసిస్‌ను నివారించేందుకు బోన్ మినరల్ డెన్సిటీని క్రమంగా పరిశీలిస్తూనే ఉన్నామని తెలిపారు. కానీ మార్టర్.. అంటే కండరాల వ్యవస్థను తరచూ నిర్లక్ష్యం చేస్తున్నామని అన్నారు. పట్టించుకోని అంశంగా మారింది.. సార్కోపీనియా అత్యంత ముఖ్యమైన వ్యాధి అని, కానీ పట్టించుకోని అంశంగా మారిందని తెలిపారు. ఇది శస్త్రచికిత్స ఫలితాలు, దీర్ఘకాలిక



వైకల్యతను ముందుగా సూచించే సూచిక అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకారం వయస్సుతో వచ్చే కండరాల క్షీణత వృద్ధుల్లో బలహీనతకు, స్వతంత్ర జీవన నష్టానికి ప్రధాన కారణంగా నిలుస్తుందన్నారు. అధ్యయనాలు చెబుతున్నట్లుగా 30 ఏళ్ల తర్వాత ప్రతి దశాబ్దంలో 3 నుంచి 8 శాతం వరకు కండరాల పరిమాణం తగ్గుతుందని తెలిపారు. 60 ఏళ్ల తర్వాత ఈ తగ్గుదల మరింత వేగంగా జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న అవగాహన ప్రకారం ఆస్టియోపోరోసిస్, సార్కోపీనియా ఒకేసారి జరుగుతాయని, పరస్పరం ప్రభావితం చేస్తాయని తెలిపారు. కండరాలు ఎముకల బలాన్ని కాపాడడంలో ప్రత్యక్ష పాత్ర పోషిస్తాయని, కండరాలు ఎముకలకు అంటి ఉంటాయి కాబట్టి కండరాల బలం, వాటి క్రమమైన సంకోచం ఎముకలకు బలం, సాంద్రతను నిలుపుకోవడానికి నేరుగా ప్రేరణ ఇస్తుందని ఆయన వివరించారు.రెండింటికీ దగ్గరి సంబంధం..నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ప్రకారం కండరాల పరిమాణం తగ్గడం ఎముకల సాంద్రత తగ్గడంతో దగ్గర సంబంధం కలిగి ఉందని తేలింది. ఇది ఎముకలు విరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ రెండు పరిస్థితులు కలిసినప్పుడు దాన్ని ఆస్టియోసార్కోపీనియాగా పిలుస్తారు. ఎముకల ఆరోగ్యం ముఖ్యమైనదే అయినా శారీరక స్వతంత్రతకు కండరాలే ప్రధాన శక్తి యంత్రం అని డాక్టర్ రాయ్ చెప్పారు. కండరాల నాణ్యత తగ్గిపోవడం, ముఖ్యంగా వాటిలో కొవ్వు చేరడం వల్ల, సంధుల స్థిరత్వం తగ్గి కార్టిలేజ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఆస్టియోఆర్థ్రైటిస్ వంటి సమస్యలను వేగవంతం చేస్తుంది. యూరోపియన్ వర్కింగ్ గ్రూప్ ఆన్ సార్కోపీనియా ఇన్ ఓల్డర్ పీపుల్ ప్రకారం సార్కోపీనియాను కేవలం కండరాల పరిమాణంతో మాత్రమే కాకుండా, బలం, పనితీరు తగ్గుదలతో కూడా నిర్వచిస్తారు. ఇవే వైకల్యానికి బలమైన సూచికలు.
కండరాలను బలంగా ఉంచుకోవాలి..ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పెద్దలు వారానికి కనీసం రెండు రోజులపాటు కండరాలను బలపరిచే వ్యాయామాలు చేయాలి.

# ఐబీఎస్ సమస్య ఉన్నవారు ఈ ఆహారాలను తీసుకోవాలి.. జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తాయి..



ఇర్రిటబుల్ బోవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్) తో జీవించడం చాలా మందికి అసౌకర్యంగా, అంచనా వేయలేని పరిస్థితిలా అనిపిస్తుంది. ఇది పెద్ద పేగును ప్రభావితం చేసే సాధారణ జీర్ణ సమస్య. సాధారణంగా పొట్ట ఉబ్బరం, కడుపు నొప్పి, గ్యాస్, విరేచనాలు లేదా మలబద్ధకం వంటి లక్షణాలతో ఇది కనిపిస్తుంది. ఐబీఎస్‌కు కచ్చితమైన కారణం ఇంకా పూర్తిగా తెలియకపోయినా ఒత్తిడి, గట్ (జీర్ణాశయం) సెన్సిటివిటీ, కొన్ని ఆహారాలు ఈ సమస్యను మరింత పెంచే అవకాశం ఉంది. అయితే ఈ సమస్యను నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. సరైన ఆహారాలను ఎంపిక చేసుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను శాంతింపజేయడంతోపాటు వాపులను తగ్గించవచ్చు. ఐబీఎస్‌తో బాధపడేవారు తమ ఆహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని ఆహారాల గురించి కూడా నిపుణులు సూచిస్తున్నారు.గ్రీన్ కివి..ఐబీఎస్ అనేది కేవలం కొన్ని ఆహారాలను దూరం పెట్టడం మాత్రమే కాదు. సరైన ఫైబర్, పోషకాలు ఉన్న ఆహారాలు జీర్ణక్రియను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. కొన్ని ఆహారాలు మల నిర్మాణాన్ని మెరుగుపరచడం, గట్ మజిల్స్‌ను శాంతింపజేయడం, మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడం వంటి విధంగా పనిచేస్తాయి. ఐబీఎస్ తో బాధపడే వారు తమ ఆహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఐబీఎస్ నియంత్రణకు గ్రీన్ కివీ పండు మంచి ఎంపికగా నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు రెండు కివీ పండ్లు తినడం వల్ల మల విసర్జన మెరుగుపడటం, మలం మృదువుగా మారడం, పొట్టలో అసౌకర్యం తగ్గడం జరుగుతుంది. ఇందులో ఉన్న సాల్యుబుల్ ఫైబర్ జీర్ణక్రియను సాఫీగా కొనసాగించడంలో సహాయ పడుతుంది.పెప్పర్‌మింట్ ఆయిల్, ఓట్స్. .పెప్పర్‌మింట్ ఆయిల్ కూడా ఐబీఎస్ లక్షణాలను తగ్గించడంలో ఉపయో గపడు తుంది. ఇది యాంటీ స్పాస్మోడిక్‌గా పనిచేసి కడుపు నొప్పి, బ్లోటింగ్‌ను తగ్గిస్తుంది. గట్‌లోని మజిల్స్‌ను రిలాక్స్ చేసి క్రమంగా జీర్ణ సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. పార్టియల్లీ హైడ్రోలైజ్డ్ గ్వార్ గమ్ అనే సహజ ఫైబర్ సప్లిమెంట్ కూడా జీర్ణక్రియను సమతుల్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ప్రీబయోటిక్‌గా పనిచేసి గట్‌లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇతర ఫైబర్‌లతో పోలిస్తే గ్యాస్ సమస్య తక్కువగా ఉండేలా ఇది సహాయపడుతుంది. ఓట్స్ కూడా సులభంగా జీర్ణమయ్యే సాల్యుబుల్ ఫైబర్ మూలంగా పనిచేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఐబీఎస్ లక్షణాలు కొంతవరకు నియంత్రణలో ఉంటాయి.గ్రీన్ బనానా ఫ్లోర్..గ్రీన్ బనానా ఫ్లోర్ (పచ్చ అరటి పిండి)లో రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటుంది. ఇది గట్‌లో మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేస్తూ పొట్ట లోపలి పొర ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కొంతమంది దీన్ని గోధుమ పిండి స్థానంలో కూడా ఉపయోగిస్తుంటారు. గట్ ఆరోగ్యం కోసం ఆహారాలను పూర్తిగా తొలగించడం కాకుండా, సరైన ఆహారాలను సరైన మోతాదులో చేర్చుకోవడం ముఖ్యం. ఒక్కొక్కరి శరీర స్పందన ఒక్కోలా ఉంటుంది కనుక ఐబీఎస్ ఉన్నవారు కొత్త ఫైబర్ సూచిస్తున్నారు.

# ధోనీ కమ్ బ్యాక్ పై తేల్చేసిన జూఖ యాజమాన్యం, వాట్ నెక్స్ట్

జూఖ కు ఈ సారి లీగ్ దశ ప్రారంభం కలిసి రాలేదు. ఇప్పటికే హ్యాట్రిక్ పరాజయాలు నమోదు చేసుకుంది. ఈ టోర్నీకి స్టార్ ప్లేయర్ ధోనీ దూరంగా ఉన్నారు. రెండు వారాల తరువాత ధోనీ టీంలో చేరుతారని ఐపీఎల్ ప్రారంభం వేళ ప్రకటించారు. కాగా.. ఇప్పుడు వరుస పరాజయాల తో ధోనీ రీ ఎంట్రీ మరింత ముందుగానే ఉండే అవకాశం కనిపిస్తోంది. దీంతో.. ధోనీ కమ్ బ్యాక్ పైన చెన్నై జట్టు యాజమాన్యం స్పష్టత ఇచ్చింది. 2026 ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన సీఎస్కే ఇప్పటి వరకు అభిమానులకు నిరాశే మిగుల్చింది. ఆడిన మూడు మ్యాచులు ఓడిపోయింది. ఈ సమయంలో అభిమానులకు కొంత రిలీఫ్ ఇచ్చే న్యూస్ బయటకు వస్తోంది. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ ఇప్పటికే నెట్స్ లో ప్రాక్టీస్ మొదలు పెట్టారు. ఫిట్ నెస్ టెస్ట్ ఎదుర్కొనేందుకు సిద్దమయ్యాడు. అందులో అంతా బాగుంటే నెక్ట్స్ మ్యాచ్ నుంచి



ధోనీ గ్రౌండ్ లోకి దిగటం ఖాయంగా కనిపిస్తోంది. ఒకట్రెండు రోజుల్లో ఈ టెస్ట్ పూర్తయ్యే ఛాన్స్ ఉందని జట్టు వెల్లడించింది. ధీనీ ఫిట్ నెస్ సాధిస్తాడని జట్టు కోచ్ ఆశాభావం వ్యక్తం చేసారు. సీఎస్కే ఫ్యాన్స్ సైతం ధోనీ త్వరగా జట్టులో అడుగు పెట్టాలని.. తిరిగి చెన్నైను గెలుపు ట్రాక్ లోకి తీసుకురావాలని ఆశిస్తున్నారు.

ఢిల్లీ మ్యాచ్ నుంచి అందుబాటులోకి ధోనీ కాగా, సీఎస్కే తమ తదుపరి మ్యాచ్ ఈ నెల 11న హోమ్ గ్రౌండ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆడనుంది. ఈ మ్యాచ్ లోనే ధోనీ తిరిగి టీంలో అడుగు పెట్టేందుకు సిద్దం అవుతున్నారు. ఈ మేరకు టీం మనేజ్మెంట్ ఏర్పాట్లు చేస్తోంది. నెట్స్ లో ప్రాక్టీసు చేస్తున్న ధోనీ కష్టపడు తున్నాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్? అవుతున్నాయి. కొద్ది రోజుల క్రితం కొంత ఇబ్బందిగా కనిపించిన ధోనీ.. ఇప్పుడు సాధారణ స్థితిలోనే కనిపిస్తున్నారు. కాగా.. ఆదివారం జరిగిన ఆర్సీబీ మ్యాచ్ లోనే ధోనీ ఎంట్రీ ఉంటుందని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. అయితే, ధోనీ పూర్తిగా కోలుకునే వరకూ రిస్కు తీసుకో కూడదని జట్టు యాజమాన్యం నిర్ణయం కారణంగా ఆ మ్యాచ్ కు దూరంగా ఉన్నారు. ఇక.. ఢిల్లీతో మ్యాచ్ కు ధోనీ ఖచ్చితంగా గ్రౌండ్ లోకి దిగుతారని చెబుతున్నారు.

## తొలి విజయంపై కన్నేసిన కోల్‌కతా.. పంజాబ్‌ను ఆపేది ఎవరు..



తొలి విజయం కోసం నిరీక్షిస్తున్న కోల్‌కతా నైట్ రైడర్స్ సొంత గడ్డపై బిగ్ ఫైట్‌కు సిద్ధమైంది. వరసగా రెండు విజయాలతో జోరు మీదున్న పంజాబ్ కింగ్స్‌ను ఈడెన్ గార్డెన్స్‌లో నిలువరించాలనే కసితో ఉంది కేకేఆర్. విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న కోల్‌కతా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ వేదికపై ఏమంత గొప్ప రికార్డు లేని పంజాబ్‌ను అజింక్యా రహానే సేన ఓడిస్తుందా? లేదా అయ్యర్ టీమ్ హ్యాట్రిక్ కొడుతుందా? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. రికార్డులు తిరగేస్తే పంజాబ్ కింగ్స్‌పై ఆధిపత్యం కోల్‌కతాదే. ఇరుజట్లు 34 సార్లు తలపడగా కేకేఆర్ 21 విజయాలు సాధించింది. పంజాబ్ 13 దఫాలు గెలిచింది. వీటిలో ఈడెన్ గార్డెన్స్‌లో 14 మ్యాచుల్లో 9 విజయాలతో పంజాబ్‌ను వణికించింది. అయితే.. నిరుడు చాహల్ విజృంభణతో 111 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకుంది. దాంతో, ఈసారి గెలిచేది ఎవరు రేపుతోంది.

## భారత దిగ్గజాలకు ప్రత్యేక గౌరవం.. చిన్నస్వామిలో ద్రవిడ్, కుంబ్లే పెవిలియన్ ఎండ్..



ఐపీఎల్ వేళ భారత దిగ్గజాలు రాహుల్ ద్రవిడ్ అనిల్ కుంబ్లే ప్రత్యేక గౌరవం లభించింది. టీమిండియాకు, కర్నాటక క్రికెట్‌కు వీరిద్దరు అందించిన విశేష సేవలకు గుర్తుగా కర్నాటక క్రికెట్ సంఘం చిన్నస్వామి స్టేడియం స్టాండ్లు ఏర్పాటు చేసింది. ఆదివారం ఆర్సీబీ, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌కు ముందు ద్రవిడ్, కుంబ్లేలు రిమోట్‌తో తమ పేరిట ఏర్పాటు చేసిన పెవిలియన్‌ను ప్రారంభించి మురిసిపోయారు. ఐపీఎల్ సందడితో పూర్వవైభవం సంతరించుకున్న చిన్నస్వామి స్టేడియంలో భారత మాజీ ఆటగాళ్ల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి. కర్నాటక క్రికెట్‌పై.. ఆపై టీమిండియాపై చెరగని ముద్ర వేసిన రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే పేర్లతో స్టాండ్స్ ఏర్పాటు చేసింది రాష్ట్ర క్రికెట్ సంఘం. ఆదివారం ఆర్సీబీ, సీఎస్కే మ్యాచ్‌కు ముందు కేసీఎస్ చీఫ్ వెంకటేశ్ కుంబ్లే, ద్రవిడ్‌ను తీసుకెళ్లాడు.

# షాకిచ్చిన నటాషా.. హార్దిక్ లైఫ్‌లో ఊహించని ట్విస్ట్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, నటాషా స్టాంకోవిచ్ దంపతులు విడిపోయి చాలా కాలమే అయినా, వీరిద్దరూ వార్తల్లో నిలవడం మాత్రం తగ్గలేదు. తాజాగా నటాషా తన మాజీ అత్తగారిని కలవడం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. హార్దిక్ పాండ్యాతో విడాకులు తీసుకున్న తర్వాత నటాషా తన కొడుకు అగస్త్యతో కలిసి తన సొంత దేశానికి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. అయితే కొడుకు భవిష్యత్తు కోసం హార్దిక్, నటాషా తరుచగా టచ్‌లోనే ఉంటున్నారు. ఈ క్రమంలోనే నటాషా తాజాగా వడోదరలోని హార్దిక్ పాండ్యా నివాసానికి వెళ్లారు. అక్కడ తన మాజీ అత్తగారితో పాటు హార్దిక్ సోదరుడు కృనాల్ పాండ్యా కుటుంబంతో కలిసి నటాషా సరదాగా గడిపారు. దీనికి సంబంధించిన ఫోటోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో అవి కాస్తా వైరల్ అయ్యాయి. విడాకుల తర్వాత మళ్లీ ఒక్కటవుత న్నారా? హార్దిక్ పాండ్యా కుటుంబంతో నటాషా అంత క్లోజ్‌గా ఉండటం చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. హార్దిక్ ఇటీవలే తన కొడుకు అగస్త్యకు ఓ ఖరీదైన 'డిఫెండర్' కారును బహుమతిగా ఇచ్చారు. ఆ కారును తీసుకోవడానికి కూడా నటాషా స్వయంగా వెళ్లారు. ఇప్పుడు కుటుంబం మొత్తంతో ఆమె కలిసి ఉండటం చూస్తుంటే.. కొడుకు కోసం వీరిద్దరూ మనస్పర్థలు వీడి మళ్ళీ ఒక్కటయ్యే



అవకాశం ఉందేమోనని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. "పిల్లల కోసం ఇలా కలిసి ఉండటం నిజంగా గొప్ప విషయం" అంటూ కొందరు ప్రశంసిస్తుంటే, మరికొందరు మాత్రం హార్దిక్-నటాషాల రీ-యూనియన్ పక్కా అని కామెంట్స్ చేస్తున్నారు.

మరోవైపు గత కొంతకాలంగా హార్దిక్ పాండ్యా తన కొత్త గర్ల్ ఫ్రెండ్ అని ప్రచారం జరుగుతున్న మహికా శర్మతో వార్తల్లో నిలుస్తున్నారు. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ ఇప్పటికే పలు వార్తలు వచ్చాయి. ఇలాంటి సమయంలో నటాషా మళ్లీ హార్దిక్ ఇంటికి వెళ్లడం ఈ కథలో కొత్త ట్విస్ట్ ఇచ్చింది. నటాషా కేవలం కొడుకు అగస్త్య కోసమే పాండ్యా కుటుంబంతో బంధాన్ని కొనసాగిస్తోందా? లేక వీరిద్దరి మధ్య పాత బంధం మళ్ళీ చిగురిస్తోందా? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# నష్టాల్లో ప్రారంభమై లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 787 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

భారత స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్ నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, మధ్యాహ్నం నుంచి లాభాలబాటపట్టాయి. ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 787 పాయింట్ల లాభంతో ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 73,477.53 పాయింట్ల వద్ద స్వల్ప నష్టంతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో మరింత నష్టపోయి 72,728.66 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరింది. ఇదే సమయంలో ఇరాన్-అమెరికా మధ్య కాల్పులు విరమణ అంశంలో ప్రకటన వెలువడటం మార్కెట్ వర్గాలకు కలిసొచ్చింది. మార్కెట్ లాభాలబాట పట్టింది. ఒక దశలో సెన్సెక్స్ 74,207.46 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 787.30 పాయింట్ల (1.07 శాతం) లాభంతో 74,106.85 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా



255.15 పాయింట్ల (1.12 శాతం) లాభంతో 22,968.25 పాయింట్ల వద్ద ముగిసింది. లాభాల కారణంగా ఇన్వెస్టర్ల సందప ఒక్క రోజే ఏకంగా రూ.5 లక్షల కోట్లు పెరిగింది. దీంతో భారతీయ మార్కెట్ల విలువ రూ.427 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ రోజు కన్స్యూమర్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ షేర్లు దూసు కెళ్లగా, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ షేర్లు మాత్రం భారీగా నష్టపోయాయి. ఇక, డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా బలపడి 93.05గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 108 డాలర్లకు చేరింది. అలాగే, బంగారం ఔన్స్ 4689 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ రోజు సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎల్అండ్ టీ, అల్ట్రా టెక్ సిమెంట్, టైటాన్ సంస్థలు లాభాల్లో ముగిశాయి. మార్కెట్ పుంజుకోవడా నికి ప్రధాన కారణం.. ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ ప్రతిపాదనలో ముందడుగు పడటమే. ఇరు దేశాలకు చెందిన ప్రతిపాదనలు రెండు వైపులా చేరాయి. ఈ పరిణామంతో క్రూడాయిల్ ధర తగ్గింది.

## ఓటమికి కారణమెవరంటే నిజాయితీగా చెప్పేసిన రుతురాజ్..



ఐపీఎల్ 2026 భాగంగా నిన్న బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జరిగిన లీగ్ మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ చిత్తుగా ఓడిపోయింది. దీంతో టోర్నీలో హ్యాట్రిక్ ఓటమి నమోదు చేసుకుంది. ఇప్పటికే రెండు మ్యాచ్ ల్లో ఓడిపోయి, తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి భారీగా పరుగులు సమర్పించుకున్న చెన్నై.. ఆ తర్వాత ఛేదనలో మెరుపులు మెరిపించినా కొండంత స్కోరు ముందు తేలిపోయింది. ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఓటమిపై స్పందించాడు. ఆర్సీబీ విధించిన 251 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ ఆరంభంలోనే ఓపెనర్లు సంజూ శాంసన్, రుతురాజ్ గైక్వాడ్, ఆయుష్ మాత్రే వికెట్లు కోల్పోయింది. దీంతో ఇక కోలుకోవడం కష్టమని అంతా భావించారు. కానీ సర్ఫ్ రాజ్ ఖాన్ అర్ధసెంచరీ, చివర్లో ప్రశాంత్ వీర్ మెరుపులతో 200 పరుగుల మైలురాయి దాటగలిగింది. అయినా 43 పరుగుల తేడాతో మ్యాచ్ కోల్పోయింది. దీనిపై స్పందించిన చెన్నై కెప్టెన్ రుతురాజ్ ఓటమికి కారణం ఎవరో చెప్పేశాడు.

ఆర్సీబీ చేతిలో ఓటమి తర్వాత, సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఆ ఓటమికి పూర్తి బాధ్యతను తనపైనే వేసుకున్నాడు. ఒకవేళ తాను ఓపెనర్‌గా మరింతగా రాణించి ఉంటే తాము లక్ష్యాన్ని ఛేదించి ఉండేవాళ్ళమని రుతురాజ్ తేల్చిచెప్పేశాడు.

## ఆసియా ఛాంపియన్‌షిప్స్ నుంచి వైదొలిగిన సాత్విక్ చిరాగ్ జోడీ.. ఆ ఇద్దరిపైనే ఆశలన్నీ..



భారత స్టార్ డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టి మరో మెగా టోర్నీ నుంచి వైదొలిగారు. ఇప్పటికే గాయం కారణ ంగా స్విస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్ ముందే నిష్క్రమి ంచిన ఈ జోడీ ప్రతిష్ఠాత్మక బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్ ఆడడం లేదు. సాత్విక్ భుజం గాయంతో బాధ పడుతు న్నందున టోర్నీ నుంచి వైదొలగుతున్నట్టు పీటీఐవార్తా సంస్థతో కోచ్ టాన్ కిమ్ హెర్ వెల్లడించాడు. ఆ ఏడాది సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టిలకు కలిసి రావడం లేదు. ఈ మధ్య కాలంలో వీరిద్దరు ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్నారు. గాయం కారణంగా స్విస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో ఆడలేకపోయిన భారత జోడీ.. మరోసారి గాయం వల్లనే బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో ఆడడం లేదు. 2023లో విజేతగా నిలిచిన సాత్విక్ -- చిరాగ్ జంట నిష్క్రమణతో లక్ష్య సేన్, పీవీ సింధులపైనే పతకం ఆశలు పెట్టు కుంది భారత్. పురుషుల సింగిల్స్‌లో సేన్, మహిళల సింగిల్స్‌లో సింధులు సత్తా చాటాలనే పట్టుదలతో ఉన్నారు. భుజం గాయం నుంచి కోలుకుంటున్న హెచ్‌హెస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్‌లు బరిలో దిగుతున్నా ఇటీవలి ఫామ్ దృష్ట్యా పతకం స్వర్ణ పతకం గెలుపొందాడు.

# ఆరెంజ్ క్యాప్ రేసులో ఇంప్యాక్ట్ సబ్.. పర్పుల్ క్యాప్ పోటీలో దూసుకెళ్తున్న బిష్ణోయ్


పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్ భారీ స్కోర్లు, ఉత్కంఠ పోరాటాలతో అలరిస్తోంది. దుమ్మురేపుతున్న కొందరు ఆరెంజ్ క్యాప్ కోసం పోటీపడుతున్నారు. ప్రతిసారి రేసులో ఉండే విరాట్ కోహ్లీ, జోస్ బట్లర్ వంటి స్టార్లు వెనకబడగా.. యువకెరటం సమీర్ రిజ్వీ శరవేగంగా దూసుకెళ్తున్నాడు. హెన్రిచ్ క్లాసెన్(సన్‌రైజర్స్ హైదరాబాద్) రెండో స్థానంలో నిలవగా.. రోహిత్ శర్మ(ముంబై ఇండియన్స్), దేవ్‌దత్ పడిక్కల్ (ఆర్సీబీ), కూపర్ కొన్నొల్లీ(పంజాబ్ కింగ్స్)లు టాప్-5లో చోటు దక్కించుకున్నారు. పర్పుల్ క్యాప్ విషయానికొస్తే.. రవి బిష్ణోయ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లో దంచికొట్టినోళ్లదే ఆరెంజ్ క్యాప్. అత్యధిక పరుగులతో ఈ క్యాప్‌ను దక్కించుకున్న ఆటగాళ్ల జాబితాలో ఈసారి సమీర్ రిజ్వీ పేరు చేరేలా ఉంది. మీరుట్‌కు చెందిన ఈ కుర్రాడు పంతొమ్మిదో సీజన్‌లో ఇంప్యాక్ట్ సబ్‌గా చెలరేగిపోతున్నాడు. నిరుడు చెన్నై సూపర్ కింగ్స్ తరఫున పెద్దగా రాణించిన ఈ చిచ్చరపిడుగు.. ఈ దఫా ఢిల్లీ క్యాపిటల్స్ ట్రంప్ కార్డ్‌గా అవతరించాడు. తొలి పోరులో అర్ధ



శతకం.. రెండో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 97 రన్స్ కొట్టి ఢిల్లీని గెలిపించిన సమీర్ 160 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఈ సీజన్ టాప్ స్కోరర్ల జాబితాలో హెన్రిచ్ క్లాసెన్ రెండో స్థానంలో ఉన్నాడు. 147.96 స్ట్రయిక్ రేటు, రెండు హాఫ్ సెంచరీలతో కలిపి 145 పరుగులు సాధించాడీ హిట్టర్. ముంబై మాజీ సారథి రోహిత్ శర్మ 113 పరుగులతో మూడో ప్లేస్‌లో నిలవగా.. ఆర్సీబీ సంచలనం దేవ్‌దత్ పడిక్కల్ (111 పరుగులు) నాలుగు, పంజాబ్ కింగ్స్ విదేశీ స్టార్ కూపర్ కొన్నొల్లీ(108 పరుగులు) ఐదో స్థానాల్లో కొనసాగుతున్నారు. ప్రతి సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ రేసులో ఉండే విరాట్ కోహ్లీ 97 పరుగులతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు. ఆశ్చర్యంగా.. 202.04 స్ట్రయిక్ రేటుతో 99 పరుగులు చేసిన టెస్టు స్పెషలిస్ట్ సర్ఫరాజ్ ఖాన్ ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు. పర్పుల్ క్యాప్ రేసులో.. అత్యధిక వికెట్ల వీరులు అందుకునే పర్పుల్ క్యాప్ రేసులో భారత కుర్రాడు రవి బిష్ణోయ్ ముందంజలో ఉన్నాడు. రాజస్థాన్ రాయల్స్ విజయాల్లో కీలకం అవుతున్న ఈ లెగ్ స్పిన్నర్ రెండు మ్యాచుల్లో 11.40 సగటుతో 5 వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్ పేస్ అస్త్రం విజయ్‌కుమార్ వైశాక్, పవర్ ప్లేలో వికెట్ల వేటతో ఆర్సీబీ తురుపుముక్కగా మారిన జాకబ్ డఫ్ఫీలు సైతం ఐదేసి వికెట్లు తీశారు. కానీ, వీరి సగటు 14కు పైనే ఉంది.

# హీరోగా ఎంట్రీ ఇస్తున్న పవన్ కల్యాణ్ విలన్.. ఇంతకీ 'ది రెడ్ బ్యాగ్'లో ఏముంది






గోపీచంద్ నటించిన జిల్ సినిమాతో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యాడు హర్యానా యాక్టర్ కబీర్ దుహన్ సింగ్. ఆ తర్వాత తెలుగులో బాలకృష్ణ, పవన్ కల్యాణ్ లాంటి స్టార్ యాక్టర్ల సినిమాలతోపాటు పలు తెలుగు, తమిళం, హిందీ, కన్నడ ప్రాజెక్టుల్లో విలన్‌గా నటించాడు మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పటిదాకా సిల్వర్ స్క్రీన్‌పై విలన్‌గా నటించిన కబీర్ దుహన్ సింగ్ ఇక లీడ్ రోల్‌లో తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయ్యాడు.

ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'ది రెడ్ బ్యాగ్' ప్రసాద్ బెహరా మరో లీడ్ రోల్‌లో నటించిన ఈ చిత్రంలో రాధ్య, స్నేహ సింగ్, ఆకాంక్ష ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. మేకర్స్ ఈ మూవీ లుక్‌ను విడుదల చేశారు. అయితే ఇందులో కబీర్ దుహన్ సింగ్ లుక్ చూపించకుండా.. కేవలం నలుగురు అమ్మాయిల లుక్స్ మాత్రమే చూపించారు. బ్యాగ్ చుట్టూ తిరిగే కథాంశంతో యాక్షన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ చిత్రం డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతుందంటున్నారు మేకర్స్. ఇంతకీ ఆ బ్యాగులో ఏముంది... కబీర్ దుహన్ సింగ్ పాత్ర ఎలా ఉండబోతుందనేది సస్పెన్స్‌లో పెట్టేశారు మేకర్స్.

ఈ మూవీకి రవికుమార్ సీరపు కథ, కథనం అందించడమే కాకుండా దర్శకత్వం కూడా వహిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని హరికృష్ణ సోమిశెట్టి నిర్మిస్తున్నారు. ఈషాన్ శంకర్,

అవినాష్ బాదల్, భార్గవి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# మన గురించి ఆలోచించడానికి కూడా భయపడాలి.. 'గాయపడ్డ సింహం' నుంచి స్టన్నింగ్‌గా జేడీ చక్రవర్తి గ్లింప్స్




టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం అనే ట్యాగ్ లైన్‌తో వస్తోన్న ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్న ఈ మూవీలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సీనియర్ యాక్టర్ జేడీ చక్రవర్తి బ్రూతల్ ధర్మ అనే కీలక పాత్రలో నటిస్తున్నాడు.

మూవీ నుంచి జేడీ పాత్రను పరిచయం చేస్తూ గ్లింప్స్ వదిలారు మేకర్స్.

సత్య లాజిస్టిక్స్ ఎండీ గురించి ఎక్కడా ఇన్ఫర్మేషన్ లేదు అనే డైలాగ్‌తో షురూ అయింది గ్లింప్స్. ఇక బ్రూతల్ ధర్మగా స్టన్నింగ్ ఎంట్రీ ఇచ్చిన జేడీ చక్రవర్తి మన గురించి ఆలోచించడానికి కూడా భయపడాలి అంటూ తనదైన స్టైల్‌లో చెబుతున్న డైలాగ్స్ ఇంప్రెసివ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని ఇప్పటికే రిలీజైన ట్రైజర్‌తో హింట్ ఇచ్చేశారు మేకర్స్. వీసా రిజెక్ట్ కావడంతో ఆ యువకుడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్ట్రేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి.

ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సప్తస్వ మీడియా వర్క్స్,గూంపు స్టోరీస్, జీస్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ్ చక్రవర్తి మంథిన, భాను కిరణ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేశ్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# జేడీ చక్రవర్తి టాటూ వెనుక సీక్రెట్ ఏంటి.. ఆసక్తికర విషయాలు రివీల్



టాలీవుడ్ నటుడు,దర్శకుడు తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'గాయపడ్డ సింహం' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్న జేడీ చక్రవర్తి, తన పాత్ర గురించి మాట్లాడుతుండగా ఒక సరదా సంఘటన చోటుచేసుకుంది. తన చేతిపై ఉన్న టాటూ గురించి చెప్పబోతూ మధ్యలో మర్చిపోవడంతో, హోస్ట్ ఆ విషయాన్ని గుర్తు చేశారు. దీనికి జేడీ చమత్కారంగా "నిన్ను చూసినప్పుడు అన్నీ మర్చిపోయా" అని చెప్పడంతో అక్కడ నవ్వులు పూశాయి.

అంతటితో ఆగకుండా హోస్ట్ ఆయన చేయి పట్టుకుని టాటూ గురించి అడగగా, "ట్రోలింగ్ చేయొద్దు" అంటూ జేడీ సరదాగా స్పందించారు. తర్వాత ఆయన చేతిపై 'డాడ్' అని ఉన్న టాటూను గమనించిన హోస్ట్, నవ్వుతూ "కాస్త దూరంగా ఉండటం మంచిది" అని వ్యాఖ్యానించారు. ఈ ఫన్నీ సంభాషణ ప్రస్తుతం నెట్టింట బాగా ట్రెండ్ అవుతోంది. ఇక టాటూ వెనుక ఉన్న కథ గురించి జేడీ చక్రవర్తి మాట్లాడుతూ, "ఈ టాటూకి, 'గాయపడ్డ సింహం' సినిమాకి ఒక కనెక్షన్ ఉంది. నిజానికి ఈ టాటూ ఆధారంగా ఒక సినిమా కూడా తీసేయొచ్చు. నేను సరదాగా చెప్పడం కాదు, నిజమే" అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ కథ ఏమిటో మాత్రం వెల్లడించకుండా సస్పెన్స్ కొనసాగించారు.

ఇంకా మాట్లాడుతూ సినిమా సెట్స్‌కు వెళ్లినప్పుడు నా ఫోటోకి దండ వేసి ఉండటం చూసి ఆశ్చర్యపోయాను. అది కథలో భాగమా? లేక వేరే అర్థమా? అని అనిపించింది. కానీ దర్శకుడు దానికి మంచి కథ చెప్పారు. నా టాటూ, ఫోటో, దండ కలిసి కథలో కీలకంగా ఉంటాయి" అని తెలిపారు. తన కెరీర్ గురించి కూడా జేడీ మాట్లాడారు. ప్రతి నటుడి ప్రయాణంలో విజయాలు, అపజయాలు సహజం. కానీ కొన్ని పాత్రలు మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతాయి. నాకు 'మనీ', 'అనగనగా ఒక రోజు' సినిమాలు అలాంటివే. చాలా కాలం తర్వాత అలాంటి గుర్తుండిపోయే పాత్ర ఈ సినిమాలో వచ్చింది అని చెప్పారు. సినిమాలో పలువురు దర్శకులు నటించారని, ఇది కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చిన చిత్రం అని జేడీ చక్రవర్తి వెల్లడించారు. ప్రస్తుతం ఆయన చెప్పిన టాటూ సీక్రెట్, సినిమాలోని సస్పెన్స్ అంశాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. 'గాయపడ్డ సింహం' విడుదలయ్యాక ఈ మిస్టరీ ఎలా బయటపడుతుందో చూడాలి.

# అప్పుడే ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఓటీటీ డీల్.. ఎప్పుడు స్ట్రీమింగ్ అవుతుందంటే




లవ్‌టుడే, డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో సూపర్ హిట్స్‌ను ఖాతాలో వేసుకున్నాడు తమిళ యాక్టర్ ప్రదీప్ రంగనాథన్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ తాజాగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో లవ్ ఇనూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తు న్నాడు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ ఏప్రిల్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది.

థియాట్రికల్ రిలీజ్‌కు ముందే ఈ మూవీకి డిజిటల్ ప్లాట్‌ఫాంలో కూడా మంచి డిమాండ్ ఏర్పడింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోతో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఓటీటీ డీల్ కుదిరినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. నాలుగు వారాల థియాట్రికల్ రన్ తర్వాత మిడ్ మేలో ఈ మూవీ ఓటీటీ డెబ్యూ ఇవ్వనుందని ఇన్‌సైడ్ టాక్.

ఇప్పటికే రిలీజ్ చేసిన ట్రైలర్‌లో ప్రపంచం ఎక్కడికో వెళ్లిపోయింది.. మనమిప్పుడు 2040లో ఉన్నాం. కానీ ఒకడు లేని ఒక విషయాన్ని ఉందనే అంటున్నాడు.. ఉందండి.. ఈ లవ్ ఎట్ ఫస్ట్‌సైట్ ఇంకా ఉందండి. అది ఈ అమ్మాయిని చూడగానే అర్థమైంది. తల నుంచి కాలి వేలి వరకు ఒక ఫీలింగ్ వచ్చింది మామ.. అంటూ సాగుతున్న డైలాగ్స్ యూత్ ఫుల్ స్టోరీతో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు చెబుతున్నాయి. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. ఈ మూవీని రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది

అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని టీజర్‌లో హింట్ ఇచ్చింది

విఘ్నేశ్ శివన్ టీం.

# 'పెద్ది'కి భారీ ఓటీటీ డీల్.. రిలీజ్‌కు ముందే రామ్ చరణ్ సినిమా సెన్సేషన్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన్'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు. ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, థియేటర్లలో విడుదలైన నాలుగు ఉంది.

# ఈ వారం థియేటర్లలో సినిమాల సందడి.. ఓటీటీలో ఏకంగా 14 సినిమాల సందడి






ఈ వారం సినీ ప్రియులకు పూర్తి ఎంటర్టైన్‌మెంట్ వారం కానుంది. థియేటర్లలో రొమాంటిక్ యాక్షన్ డ్రామాలు, లవ్ ఎంటర్టైనర్లు విడుదలకు సిద్ధమవుతుండగా, ఓటీటీలో కూడా వివిధ భాషల్లో సినిమాలు, వెబ్ సిరీస్‌లు స్ట్రీమింగ్ కానున్నాయి. మొత్తం మీద థియేటర్, ఓటీటీ రెండింట్లోనూ ప్రేక్షకులకు మంచి కంటెంట్ అందుబాటులోకి రానుంది. ముందుగా థియేటర్ల విషయానికి వస్తే, అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన 'డెకాయిట్' సినిమా ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమైంది. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందిన ఈ చిత్రానికి షానిల్ డియో దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మంచి అంచనాలు పెంచాయి. ఇందులో ప్రకాష్ రాజ్, సునీల్, అనురాగ్ కశ్యప్ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు.ఇక కోలీవుడ్ నుంచి ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' కూడా అదే రోజు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకు విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించగా, ఎస్.జె. సూర్య, యోగి బాబు ముఖ్య పాత్రల్లో కనిపించ నున్నారు. కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ లవ్ ఎంటర్టైనర్‌పై మంచి అంచనాలు ఉన్నాయి. అదే రోజు మలయాళ స్టార్ టొవినో థామస్ నటించిన 'పళ్లిచట్టంబి' కూడా పలు భాషల్లో విడుదల కానుంది. ఈ యాక్షన్ ఎంటర్టైనర్‌కు డిజో జోస్ ఆంటోని దర్శకత్వం వహించారు. ట్రైలర్ ద్వారా ఇప్పటికే ఆసక్తిని రేకెత్తించిన ఈ చిత్రం అన్ని భాషల్లో మంచి స్పందన సాధించే అవకాశముంది.ఇక ఓటీటీ విషయానికి వస్తే, ఈ వారం మొత్తం 14 సినిమాలు, సిరీస్‌లు స్ట్రీమింగ్‌కు సిద్ధమయ్యాయి. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, అవుతోంది.

# హీరోయిన్‌ను ఫైనల్ చేసిన అనిల్ రావిపూడి.. ఇంతకీ ఎవరో తెలుసా..



ఈ ఏడాది చిరంజీవి టైటిల్ రోల్‌లో నటించిన మన శంకర వరప్రసాద్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఈ మూవీ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న అనిల్ రావి పూడి 2027 సంక్రాంతికి విక్టరీ వెంకటేశ్, నందమూరి కళ్యాణ్ రామ్ కాంబోను సెట్ చేశాడని తెలిసిందే. ఈ సినిమాలో హీరో యిన్లుగా ఎవరెవరు కనిపిస్తారనే దానిపై పలు వార్తలు ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా దీనిపై క్లారిటీ ఇచ్చేశాడు అనిల్ రావిపూడి.

ప్రదీప్ రంగనాథన్ నటించిన లవ్ ఇన్సూ౨ెన్స్ కంపెనీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వన్ ఆఫ్ ది గెస్ట్‌గా హాజరయ్యాడు అనిల్ రావిపూడి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన నెక్ట్స్ సినిమాలో కృతిశెట్టి వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు తెలిపాడు. కృతిశెట్టి నందమూరి కళ్యాణ్ రామ్‌కు జోడీగా కనిపించబోతు ందట. మరి వెంకటేశ్‌తో రొమాన్స్ చేయబోయేది ఎవరనేది సస్పెన్స్ నెలకొంది.షైన్ స్క్రీన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కి స్తుండగా.. సురేశ్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ సంక్రా ంతి ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. ఇంతకీ ఈ ప్రాజెక్టు కోసం చేశాడు.

# చెన్నైలో సింగిల్‌గా.. నటి సుభాషిణి ఆత్మహత్య..



సినీ నటి సుభాషిణి (36)ఆత్మహత్యకు పాల్పడింది. చెన్నై పోరూరులోని అపార్ట్‌మెంట్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సుభాషిణి స్వస్థలం శ్రీలంక కాగా.. బెంగళూరుకు చెందిన పిప్పిన్‌తో వివాహం జరిగింది. భర్త పిప్పిన్‌తో కలిసి బెంగళూరులో నివసించే సుభాషిణి షూటింగ్స్ కోసం చెన్నై పోరూరులో సింగిల్‌గా ఉంటోంది.

సుభాషిణి టీవీ సీరియల్ 'కయల్'తోపాటు పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. భర్తతో వీడియో కాల్‌లో వాగ్వాదం తర్వాత సుభాషిణి ఆత్మహత్య చేసుకుంది. కయల్ సీరియల్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న సుభాషిణి.. సోషల్ మీడియాలో కూడా చురుకుగా ఉంటుంది. మంగళవారం రాత్రి భర్తతో వీడియో కాల్‌లో వాగ్వాదం జరగడంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుభాషిణి

ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567